నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
24 జూలై
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్

## సంపూర్ణ ఆరోగ్యానికి
# యోగ ఎంతగానో ఉపకరిస్తుంది



**ప్రతి ఒక్కరు యోగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్**

సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపకరిస్తుందని, ఉద్యోగులు ప్రతి ఒక్కరు యోగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నగరంలోని జడ్పీ కన్వెన్షన్ హాలులో జిల్లా కలెక్టర్ చొరవతో తొలిసారిగా జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఉచిత ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యోగా శిక్షణా తరగతుల్లో స్వయంగా పాల్గొని మాట్లాడుతూ పూర్వము అందరూ మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్య నియమాలు పాటించేవారని ఎంతో ఆరోగ్యంగా ఉండే వారన్నారు. నేడు పర్యావరణం చాలా కలుషితమైందని మన జీవనశ్శైలిలో కూడా చాలా మార్పులు వచ్చాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన ఆరోగ్యం మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటే ఏ పనైనా చేయగలుగుతామన్నారు.

మన జీవనశ్శైలిలో యోగాను అలవర్చుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగ వేరే ఎవరికోసమో కాదని మనం మన ఆరోగ్యం కోసమే నేర్చుకోవాలన్నారు. ఉద్యోగులు ఎన్నో ఒత్తిళ్లకు గురవుతుంటారని, యోగా అభ్యసించడం వలన వారికి మానసిక ప్రశాంతత లభించి చురుగ్గా ఉద్యోగ జీవితం లో పనులు చేయగలుగుతారన్నారు. ఆ దిశగా జిల్లా అధికారులు, ఉద్యోగుల కోసం ప్రత్యేకించి ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభించామన్నారు. ఈ తరగతులు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు జరుగుతాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

యోగా గురువు ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ యోగా ఒక ఆధ్యాత్మిక విజ్ఞాన శాస్త్రమని, మనసు శరీరాలను ఐక్యం చేసే ఒక గొప్ప ప్రక్రియ అన్నారు. ఎక్కడా లేనివిధంగా జిల్లాలో ఇప్పటికే 5 శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నామని, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో 6 వ కేంద్రాన్ని జడ్పీ కన్వెన్షన్ హాల్లో ప్రారంభించుకున్నామన్నారు. అంతకు మునుపు యోగ గురువులు మద్దాల చింతయ్య, శీలం రమేష్, రేఖ జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఛాలన క్రియలు, వజ్రాసనం, కపాల భాతి, నాడీ శోధన, ప్రాణాయామం, ధ్యానం వంటి యోగా ప్రక్రియలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, క్రీడల చీఫ్ కోచ్ ర%ఝ%ృన్సీ లక్ష్మి, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్. వెంకటేశ్వర ప్రసాద్, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య తదితర వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.








# బాలుడిని మింగేసిన విటిపిఎస్ కాలువ

- ఎన్నిసార్లు కాలువ గురించి చెప్పిన పట్టించుకోని అధికారులు.
- తల్లికి కడుపుకోత మిగిల్చిన అధికారుల నిర్లక్ష్యం
- ఇప్పటికైనా కళ్ళు తెరిచేనా ప్రాణాలు నిలిచేనా?

**ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం డాక్టర్ ఎన్టీటిపిఎస్ బూడిద చెరువు నుండి నిత్యం బూడిద నీటితో కాలువ ప్రవహిస్తుంది. కొన్నిసార్లు పైపులు పగిలి కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. కాలువ ఉప్పంగి రోడ్డు పైకి బూడిద నీరు వచ్చిన దాఖలాలు ఎన్నో. ఎన్నిసార్లు చెప్పినా దాని గురించి వీటీపీఎస్ పై అధికారులు స్పందించిన పాపాన పోలేదు. వారి నిర్లక్ష్యానికి ఇప్పుడు ముక్కుపచ్చలాలని పసి ప్రాణం బలైంది. కిల్లారొడ్డులో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల వద్ద తల్లిదండ్రులు పని చేసుకుంటూ ఉండగా బయట ఆడుకుంటున్న బాలుడు ప్రమాదవసత్తు కాలువలో పడిపోయాడు. కాల్వ ఉధృతికి కొంత దూరం కొట్టుకుపోయాడు. బాలుడు కనిపించకపోవడంతో వెతుకుతూ ఉండగా కాలువలో విగత జీవుడై కనిపించాడు. అది చూసిన తల్లిదండ్రుల గుండె కోత వర్ణనాతీతం. సంఘటనా స్థలానికి చేరుకున్న వారు కాలువని చూస్తే ఆశ్చర్యపోతారు. ఈ కాలువ అంత ఉధృతి తగ్గి మామూలుగా దర్శనమిచ్చింది. అంటే వీటీపీఎస్ అధికారులు ఎంత స్వార్థంగా వ్యవహరిస్తున్నారు అర్థం చేసుకోవచ్చు. సంఘటన విషయం తెలియగానే కాలువ ఉద్ధృతిని తగ్గించి చేతుల దులుపుకున్నారు. బాలుడిని ఎలాగో తిరిగి రాలేదు. వీటిపై అధికారులు తప్ప కుండా బాలుడి మరణానికి పరిహారం చెల్లించాలని స్థానికు డిమాండ్ చేస్తున్నారు.

# మూడు ప్రాణాధార క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

**ఆరోగ్య రంగానికి ఈ సారి బడ్జెట్‌లో కేటాయింపులు పెంపు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూ రో**

ఆరోగ్య రంగానికి కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధ్యానం ఇచ్చారు. గతం కంటే ఈ సారి బడ్జెట్ కేటాయింపులు పెంచారు. నేడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆరోగ్య శాఖకు రూ.90,958.63 కోట్ల నిధులు కేటాయించారు. గత ఏడాదితో పోల్చితే ఇది 12.96 శాతం అధికం. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈ రంగానికి 80,517.62 కోట్ల నిధులు కేటాయించారు.

క్యాన్సర్ రోగులకు ఊరట..

క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీలకమైన మూడు ఔషధాలపై పూర్తిగా కస్టమ్ డ్యూటీని ఎత్తివేశారు. వీటిపై కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి సున్నాకు తగ్గించారు. “క్యాన్సర్ రోగులకు ఉపశమనాన్ని అందించడానికి మూడు ఔషధాలను కస్టమ్స్ సుంకాల నుంచి పూర్తిగా మినహాయింపులు ఇస్తున్నాను. మెడికల్ ఎక్స్-రే యంత్రాల్లో వినియోగించే ఎక్స్‌రే ట్యూబ్లు, ఫ్లాట్ ప్యానల్ డిటెక్టర్లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీలో మార్పులను ప్రతిపాదిస్తున్నాను” అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఆయూష్ మంత్రిత్వ శాఖకు బడ్జెట్‌ను రూ.3000 కోట్ల నుంచి రూ.3,712 కోట్లకు పెంచారు. ఆరోగ్య శాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్‌లో.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ.87,656.90 కోట్లు, ఆరోగ్య పరిశోధన శాఖకు రూ.3,301.73 కోట్లు ప్రతిపాదించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ



మిగతా 2వ పేజీలో



# అమరావతిని నెంబర్ వన్ స్థాయికి తీసుకు వెళ్తాం

**పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**

**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచంలో నెంబర్ వన్ స్థాయికి తీసుకువెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తామని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు మంగళవారం ఉదయం 8 గంటలకే రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం లోని వెంకట పాలెం మండలం గ్రామాల్లో మంత్రి నారాయణ పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో కలిసి అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పై సమీక్షించారు.అమరావతి స్మార్ట్ సిటీ లో భాగంగా నిర్మిస్తున్న పలు భవనాలను పరిశీలించారు. వెంకటపాలెంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడి సెంటర్, ఈ-హెల్త్ సెంటర్‌తో పాటు మందడంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ అసమర్థ నిర్వాక పాలనములంగా రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్నారు. గత పాలకులు ఆర్థిక

మిగతా 2వ పేజీలో

## రేపూడి స్ట్రాంగ్ రూంను తనిఖీ చేసిన కలెక్టర్ నాగలక్ష్మి



**ఫిరంగిపురం, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పాలనాధికారిణి శ్రీమతి నాగలక్ష్మి మంగళ వారం స్థానిక ఫిరంగి పురం మండలం రేపూడి గ్రామంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఇవియం మిషన్లు భద్రపరచిన స్ట్రాంగ్ రూంను తనిఖీ చేశారు. గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన వివి ప్యాడ్స్ మిషన్లను అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో స్ట్రాంగ్ రూం తెరుపించారు. పాడైపోయిన వివి ప్యాడ్స్‌ను బెంగళూరు బెల్ కంపెనీకి పంపిస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీకర్ స్థానిక ఫిరంగిపురం తహశీల్దార్ జి రాఘవేంద్ర రావు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అమరావతికి మహర్దశ : బీజేపీ నేత కంతేటి



**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** 15000 వేల కోట్లు అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో కేటాయించడం వలన ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధాని కల సహకారం అవుతుందని అమరావతికి మహర్దశ పట్టిన ఉందని బిజెపి గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి తాటికొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య పేర్కొన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఏ రాష్ట్రానికి ఇవ్వని రీతిలో నిధులు కేటాయించడం డబల్ ఇంజన్ సర్కారు ద్వారా సాధ్యము అయ్యిందిఅన్నారు భవిష్యత్తులో అమరావతికి మరెన్నో నిధులు కేటాయించటానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సానుకూల దృక్పథం చూపారని బ్రహ్మయ్య అన్నారు. అదేవిధంగా పోలవరం జీవనాడి అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారని గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి హయంలో పడకేసిన పోలవరం పనులు వేగవంతం చేయాలని కేంద్రం సానుకూలంగా తోడ్పాటు అందించడం శుభ పరిణామం అన్నారు. వేనుకుబడిన జిల్లాలకి నిధులు కేటాయించడం హర్షదాయకమని కంతేటి బ్రహ్మయ్య అన్నారు.

## మూడు ప్రాణాధార క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

శాఖకు గతంలో కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. కేంద్ర ప్రాయోజిత పథకాలలో జాతీయ హెల్త్ మిషన్ కార్యక్రమానికి బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. గతంలో 31,550.87 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.36,000 కోట్లకు దాన్ని పెంచారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకానికి రూ.7,300 కోట్లు కేటాయించారు. నేషనల్ టెలీ మెంటల్ హెల్త్ కార్యక్రమానికి రూ.65 కోట్ల నుంచి రూ.90 కోట్లకు బడ్జెట్‌ను పెంచారు. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌ను రూ.200 కోట్లు కేటాయించారు. స్వయం ప్రతిపత్తి గల ఆరోగ్య సంస్థల బడ్జెట్‌ను రూ.17,250.90 కోట్ల నుంచి రూ.18,013.62 కోట్లకు పెంచారు. ఇందులో భాగంగా దిల్లీలోని ఎయిమ్స్‌కు రూ.4,523 కోట్లు కేటాయించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌కు కేటాయింపులు రూ.2,295.12 కోట్ల నుంచి రూ.2,732.13 కోట్లకు పెరిగాయి.

## అన్నా క్యాంటీన్‌ను ఆర్యవైశ్యులు నిర్వహించడం అభినందనీయం : యాగంటి మల్లికార్జునరావు



**మాచర్ల, మేజర్ న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయా లతో ముఖ్య మంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను పట్టణ ఆర్య వైశ్యులు కొనసాగించటం అభినందనీయమని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఆర్.అండ్.బి బంగ్లా సెంటర్లోని అన్నా క్యాంటీన్ ను ఆయన సందర్శించారు. యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ పేదలకు పట్టెడు అన్నం పెట్టాలనే సంకల్పం అన్న ఎన్టీఆర్ దన్నారు.ఆ నేపథ్యంలోనే పేదలకు కిలో 2 రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నుండి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభమవుతాయన్నారు. పేదవారికి రుచికరమైన ఆహారాన్ని కేవలం రూ.5ల ధరకే మూడు పూటలా అందించేలా సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఆయన దాతృత్వానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు పాలన పేదలకు వరం లాంటిదన్నారు. చంద్రబాబు భావితరాల భవిష్యత్తు కోసం పాటుపడే విజన్ ఉన్న నాయకుడని అన్నారు. ఎన్నికల నాటి హామీలు నూరు శాతం అమలుకు సీఎం చంద్రబాబు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

# అంధకారం నుంచి అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్

## మోదీ... నిర్మలా సీతారామన్ ...చంద్రబాబుపవన్ కల్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల వైసీపీ పాలన రాష్ట్ర చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని, ఎన్డీయే కూటమి నేతృత్వంలో అంధకారం నుంచి అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా దూసుకు పోతోందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మంగళవారం కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై వరాల జల్లు కురిపించటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. .ఈ సందర్భంగా కూటమి నేతలు ప్రధాని మోదీ , నిర్మలా సీతారామన్, చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్‌ల చిత్రపటాలకు శ్రీనివాసరావుతోటలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అభివృద్ధికై కేంద్రప్రభుత్వం పదిహేను వేల కోట్లు కేటాయించడం ఎంతో ముదావహం అన్నారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం నిర్మాణానికి సైతం పూర్తిస్థాయిలో సహకరిస్తామని ప్రకటించటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోలవరం పూర్తి అయితే దక్షిణ భారతదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణమ్మగా రాష్ట్రం వినూతికెక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటూ వెనుకబడిన జిల్లాల సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేస్తామని అలాగే మౌలిక సదుపాయాల కల్పనకై మూలధన వ్యయం కోసం ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించటంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా కేసులు , జైళ్లు , బెయిలు గురించే చర్చించే వాడని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రతీక్షణం తపించే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ వైభవాన్ని సంతరించుకుం టుందన్నారు. బీజేపీ మహిళా నాయకురాలు శ్రావణ కుమారి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నేతలు జూపూడి భవాని, పద్మ, సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, సయ్యద్ చాంద్, కరీం, పూసల శ్రీను, కోలా మల్లి, ఫణి, ఇల్లా చిరంజీవి, రఫీ, బాలకృష్ణ, మాదాసు శేఖర్, కుమార స్వామి, రామకృష్ణ, కోటి, గురు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ & జె.సి.లో "జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు"




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్ వి ఆర్ & జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 24, 25 తేదీలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న స్పేస్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి షార్ - శాస్త్రవేత్తలు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు విచ్చేస్తున్నట్లు చెప్పారు. చంద్రయాన్-3 చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం: ఇస్రో, శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ - షార్ నేతృత్వంతో ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో తొలిసారిగా జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు జరుపుతున్నా మన్నారు. ఈ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షార్ శ్రీహరికోట, సైంటిస్ట్ & డైరెక్టర్ - ఏ.రాజరాజన్, గౌరవ అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఐ/సి ప్రొఫెస్సర్. కె. రామ మోహన రావు, విశిష్ట అతిథిగా షార్ డిప్యూటీ డైరెక్టర్ టి.ఎస్.రఘురాం మరియు ఇస్రో శాస్త్రవేత్తలు పాల్గొనున్నట్లు వారు తెలిపారు. ఇస్రో నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలలో వారు ఎంపిక చేయబడిన ప్రాంతాలలో నిర్వహించనున్న తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు శ్రీహరికోట- సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ ఆద్వర్యంలో అమరావతి రీజియన్ పరిధిలో తమ కళాశాల వేదికగా ప్రభుత్వం తరుపున నిర్వహించడం ఆనందదాయకమని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనా విజ్ఞానాన్ని అందిపుచ్చుకొనేందుకు తమ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్పేస్ ఎగ్జిబిషన్ దోహదపడుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా:కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %డ% అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ కన్వీనర్ డా: జి. రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శిరస్త్రం ధరించండి - ప్రమాదాలను నివారించండి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయ స్థానం ఆదేశాల ప్రకారం, సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ చల్లా నాగ వెంకట శ్రీనివాసరావు సూచనల మేరకు మోటార్ వాహనాల ప్రమాదాల నివారణ, హెల్మెట్ ధరించడం అంశంపై సత్తెనపల్లి అమరావతి బస్ స్టాప్ సెంటర్లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్యానల్ న్యాయవాది ఆకుల నాగార్జున మాట్లాడుతూ హెల్మెట్ విరివిగా ధరించి ప్రమాదాలు నివారించాలి అని తెలిపారు అదేవిధంగా మోటార్ వెహికిల్ చట్టం 1988 లో పలు నేరాలు వాటి జరిమానాలు గురించి వివరించారు. రవాణా శాఖ అధికారి యు.ధర్మేందర మాట్లాడుతూ" ప్రతి రోజూ భారతదేశంలో హెల్మెట్ ధరించకుండా అధిక సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని మాట్లాడుతూ మైనర్ పిల్లలుకు వాహనాలు ఇచ్చి ప్రమాద కారకులు అవకండి, మైనర్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరమని తెలిపారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు షేక్ ఖాజావలి, షేక్ ముబారక్, కోర్టు కానిస్టే బుల్ తుపాకుల బాజి,సలీం ఖాన్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మస్తాన్ రావు, ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజానికం పాల్గొన్నారు.

# అమరావతిని నెంబర్ వన్ స్థాయికి తీసుకువెళ్తాం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థను చిన్నబిన్నం చేసి నాశనం చేశారన్నారు. శాఖల వారీగా చేసిన కేటాయింపులు కూడా ఇతర అవసరాలకు ఖర్చుపెట్టి రాష్ట్ర ఖజానాన్ని ఖాళీ చేసిన విషయాన్ని మంత్రి వివరించారు. వైసీపీ పాలక ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడి అమరావతిని నాశనం చేయటంతో ధ్వంసం చేశారని ఆరోపించారు. వీలైనంత త్వరగా అమరావతి నగర నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాజధానిలో 17 అంగన్వాడీ సెంటర్లు, 16 ఈ హెల్త్ సెంటర్లు, 14 పాఠశాలలు, అన్ని సదుపాయా లతో కూడిన శ్మశాన వాటిక నిర్మిస్తున్నాం. వచ్చే నెలాఖరులోగా ఈ భవనాలన్నీ పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలిచ్చాం అన్నారు. ఆగస్టు నెలాఖరుకు అన్నీ పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రారంభించ విధంగా ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. అమరావతి నిర్మాణం పూర్తయితే ప్రపంచం లో నెంబర్ వన్ గా ఉండేది. గత పాలక ప్రభుత్వం కారణంగా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిపిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన కొనసాగిస్తామని వెల్లడించారు .100 రోజుల్లో కనీసం 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించేలా చర్యలు చేపట్టాం. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నరని మంత్రి నారాయణ వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ కుమార్ తో పాటు సి ఆర్ డి ఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, స్థానిక టిడిపి నేతలు వెంకట సుబ్బారావు బెల్లంకొండ నరసింహారావు వాకచర్ల వీర ఆంజనేయులు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ బండ్ల పట్టాభి రామయ్య జమ్మల అనిల్ మండలంలోని వివిధ స్థాయి తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు జనసేన మండల అధ్యక్షుడు వై నాగరాజు ఎన్డీఏ కూటమి నేతలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి : తహశీల్దారుకు కౌలురైతుల వినతి

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** ప్రతి కౌలు రైతుకు పంట సాగుదారు కార్డు జారీ చేసి బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని లక్ష్యంలో ప్రభుత్వం ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు సేవ కేంద్రాల వద్ద అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని ఈ సదస్సులో కౌలు రైతులు పాల్గొనాలని మేడికొండూరు మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి శామ్యూల్ పాల్ రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డిబిఆర్సి రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, మేడికొండూరు ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల, ఏరియా కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోటి రత్నం ఆధ్వర్యంలో ఆటో ప్రచారోద్యమ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందనీ వారన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఈరోజు



మేడికొండూరు మండలంలోని మేడికొండూరు పేరేచర్ల ఎస్సీ ఎస్టీ కాలనీ పెద్ద పలకలూరు చిన్న పలకలూరు గ్రామాలలో కౌలు రైతుల ప్రచార ఉద్యమం నిర్వహించటం జరుగుతుందనీ, పంట సాగుదారుల కార్డుదారులందరికీ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో క్రాఫ్ లోన్లు మంజూరు చేయడం, కిసాన్ క్రెడిట్ కార్డులు అందించడం, వివిధ రుణ సంస్థల నుండి తీసుకున్న రుణాన్ని ఇంతవరకు చెల్లించని రైతులకు తిరిగి రుణం చెల్లించేటట్లు అవగాహన కల్పించడం, కౌలు రైతులతో మాట్లాడి మీద సంతకాలు చేయించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సాగుదారు కార్డు పొందిన వారికి ఆ భూమిపై ఎటువంటి హక్కులు రావు కేవలం పంట రుణాలు, పంటల బీమా, సబ్సిడీ వంటి ప్రభుత్వం మద్దతు పొందటానికి మాత్రమే ఈ కార్డు ఉపయోగపడుతుందని, కార్డు పై సాగుదారు బ్యాంకు నుండి పంట రుణాలు తీసుకున్నట్లయితే దానిని తిరిగి కట్టే బాధ్యత పూర్తిగా కౌలు దారు మీదే ఉంటుందని ఏ కారణం చేతనైనా యజమానిపై గాని ఆ భూమిపై కానీ ఎటువంటి భారము భవిష్యత్తులో ఉండదని, కనుక భూ యజమానులారా మీరు ఎలాంటి సంకోచం లేకుండా మీ సాగుదారులకు సాగుదారు కార్డు పొందటానికి మీ వంతు సహకారం అందించండి సాగు చేస్తున్న కౌలు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. వారు వాటి నుండి బయటపడటానికి పూర్తి సహకారం అందించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ సెక్రెటరీలు ,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు మరియు రైతులు పాల్గొన్నారు .

## గిరిజనులకు బియ్యం పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో కాలువకట్టలపై నిరాశ్రయులుగా జీవిస్తున్న నిరుపేద యానాదులకు ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ అంజలి రావూరి మంగళవారం బియ్యం పంపిణి చేశారు.కురుస్తున్న వర్షాల వలన పనులు లేక చిద్రమైన బతుకులకు తక్షణ సాయంగా బియ్యం 25 గిరిజన కుటుంబాలకు అందజేసినట్లుగా ఆమె తెలిపారు.గ్రామ రైల్వే స్టేషన్ సమీపంలో తాత్కాలిక నివాసం ఉంటున్న 10 సంచార జాతుల కుటుంబాలకు బియ్యం, కందిపప్పు ఇచ్చినట్లు తెలిపారు. సంస్థ కార్యదర్శి ఇంటూరి విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపిగా అంజనా జేమ్స్

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి నగర పాలకసంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) గా అంజనా జేమ్స్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్ళటంతో ఆయన స్థానంలోకి డిటిసిపి హెడ్ ఆఫీస్ లో



అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అంజనా జేమ్స్ డిప్యూటేషన్ పై మంగళగిరి కి బదిలీ అయ్యారు.బాధ్యతలు స్వీకరించిన ఆమెకు పట్టణ ప్రణాళిక విభాగం డిసిపి అశోక్ కుమార్, టీపిఓ రమేష్ లతో పాటు టీపిఎస్, సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు అభినందనలు తెలిపారు.

## రాజధర్మ వివరణయే అముక్తమాల్యద




**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** రాజధర్మాలను గూర్చి రాజు నిర్వహించవలసిన కార్యక్రమాలను గురించి అముక్తమాల్యద గ్రంథం తెలియజేస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ కె.వి.శ్రీరంగనాయకి అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మంగళవారం అముక్తమాల్యదపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ శ్రీరంగనాయకి ప్రవచిస్తూ యామునాచార్యుడు తన కుమారునకు బోధించిన రాజనీతిలో రాజుగా కృష్ణదేవరాయల సొంత గొంతుక వినిపిస్తుందన్నారు. ఈ రాజనీతి విభాగం సంక్లిష్టమైన నిర్మాణంతో పలు సంప్రదాయాల మేలుకలయికగా మనకు కనిపిస్తుందన్నారు. ఆనాటి రాజకీయ వాస్తవికతకి అద్దం పట్టే ఈ సాహిత్యం, బ్రిటిష్ వారి పాలన కంటే ముందు భారతీయ సాహిత్యమంతా ఆదర్శవాద సాహిత్యమేనన్న వాదన సత్యదూరమని స్పష్టం చేస్తాయన్నారు.

## నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ క్యాంపులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆధార క్యాంపుల్లో ఆధార్ సేవలు ప్రారంభం అవ్వనున్నాయి. పాఠశాలలు మరియు సచివాలయాలు, అంగనవాడి లలో. ఈ ఆధార్ సేవలు అందించడం జరుగుతుంది. స్థానిక నెహ్రూ నికేతన్ స్కూల్లో ఈ ఆధార్ ప్రత్యేక క్యాంపును ప్రారంభించారు. పట్టణంలో నాలుగు సచివాలయాల్లో మాత్రమే ఈ సేవలు ప్రారంభించారు. ఆధార్‌కి సంబంధించి అన్ని




రకాల సేవలతో పాటుగా ప్రత్యేకంగా ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్, తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ కొత్త ఆధార్ కార్డు నమోదు బాల ఆధార్ సేవలు అందుతాయి.

## అమరావతికి కేంద్రం నిధులు ప్రకటించడం హర్షణీయం

**తాడికొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలోని అమరావతి రాజధాని దీక్ష శిబిరం వద్ద కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధాని కోసం 15 వేల కోట్లు కేటాయించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి



చంద్రబాబు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తుగ్లక్ పాలన నశించి రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ధనేకుల హరిబాబు ,బిజెపి జిల్లా మోర్చా నాయకులు షేక్ బిలాల్, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు ,కొలికపూడి రమేష్ ,మిక్కిలి కిరణ్ ,మొగిలి గోపి ,షేక్ రఫీ ,ఇదా రవి ,కరీముల్లా ,తీయగూర సాంబిరెడ్డి ,నీరుకొండ పెద్దబ్బాయి ,కందుల రామారావు ,పెద్ది తిరుపతిరావు ,ధనికుల నాగేశ్వరరావు ,కాలారి లక్ష్మీనారాయణ ,త్రిపురనేని అప్పారావు ,బద్దులూరి ఏసుబాబు ,ఎర్రంనేని నాగేష్ ,ఎర్ర నరసింహారావు ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : నన్నపనేని



**తెనాలి టౌన్, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణం ఐతానగర్ లో నివాసం ఉండేజెట్టి శ్రీనివాసరావు, నాగమణి గార్ల ఏకైక కుమార్తె జెట్టి హారిక అమెరికాలో వైద్య విద్య అభ్యసంచడానికి 2023వ సంవత్సరం ఆగస్టులో వెళ్ళింది. అయితే గత నాలుగు రోజుల క్రితం అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించింది. మంగళవారం బాధిత కుటుంబాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్మన్. నన్నపనేని రాజకుమారి. మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి వైస్ చైర్మన్ గడ్డం ద్వారక శ్రీను. హారిక కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. బాధ్యత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

## వైసీపీ నేత ఈదా సాంబి రెడ్డిపై దాడి

**పెదకూరపాడు, మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఉన్న 75 తాళ్లూరు గ్రామానికి చెందిన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నేత ఈదా. సాంబిరెడ్డి పై దాడి జరిగినట్లు స్థానికులు తెలిపారు. మండల పరిధిలోని కమ్మంపాడు, ఉంగుటూరు మధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఇదా సాంబిరెడ్డికి రెండు కాళ్ళు రెండు చేతులు విరిగాయని వారి బంధువులు తెలిపారు. చికిత్స నిమిత్తం గుంటూరు సాయి భాస్కర్ హాస్పిటల్‌కి తరలించి నట్లు తెలిపారు.



# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు.. ప్రముఖ పాత్ర..!

**మంగళగిరి, మేజర్ న్యూస్**

నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు .మంగళవారం ఆయన కాజా గ్రామంలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పెద్దలు, వ్యాపార దుకాణదారులు, గృహ సముదాయాల వాళ్లు, స్కూల్స్, కాలేజీల యాజమాన్యం వారు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ సి ఎస్ సతీష్ కుమార్ , డిఎస్పి , సీఐ ఆదేశాలపై మంగళగిరి మండలంలో గల కాజా గ్రామంలి లో గ్రామ పెద్దలు మరియు పంచాయితీ అధికారులు, ప్రజలతో కలిసి ద్విచక్ర వాహనాలపై గ్రామంలో తిరిగి గ్రామం కు వచ్చే మరియు గ్రామం నుండి వెళ్లే ఎంట్రీ ,ఎగ్జిట్ దారులను, గ్రామ సెంటర్ లను అదేవిధంగా గ్రామ వెలుపల గల చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను పరిశీలించారు. గ్రామస్తులకు ప్రస్తుతం జరుగుతున్న దొంగతనాలు, నేరాలు, కొట్లాటలు ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలను నివారించే క్రమంలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని మరియు కేసుల చేధనలో ఎంతగానో ఉపయోగపడు తున్నాయ న్నారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రదేశాలకు నేరస్తులు సైతం త్వరగా వెళ్లరని ఒకవేళ జరిగిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని గ్రామస్తులకు తెలియ పరిచారు. వారి అంతట వారే కెమెరాలు ఏర్పాటు చేసు కోవాల్సిందిగా కోరారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

శ్రీ కొండా కృష్ణారెడ్డి S/O అచ్చిరెడ్డి, డోర్ నెంబర్: 1-105, రెడ్డిపాలెం, గుంటూరు సిటీ వారి పేరు మీద చ.గ 100లు స్థలం గుంటూరు గ్రామం డి.నెం: 371 సంబంధించి విక్రయ దస్తావేజు నెం. 6149/2009 గా ది.05-10-2009న నా పేరు మీద రిజిస్టర్ అయినది. దీనికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ 646/2007 ది.10.01.2007న గుంటూరు జిల్లా కార్యాలయంలో రిజిస్టర్ అయినది. ది.13-07-2014న రెండు ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకొని రెడ్డిపాలెం నుంచి గోరంట్ల చిల్లీస్ రెస్టారెంట్, ఇన్నర్ రింగ్ రింగురోడ్డు కు వచ్చే సమయంలో పోయినవి. డాక్యుమెంట్లు దొరికిన యెడల ఇవ్వగలరు.
6304407037

## చదరంగంలో ప్రతిభ.. విద్యార్థికి అభినందనలు



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** రెంటచింతల మండలంలోని ఉడుముల సాంబశివా రెడ్డి (రిటైర్డ్ ఆర్టీసీ మాచర్ల డిపో) మనుమడు (పెద్ద కూతురు కొడుకు) పర్వతరెడ్డి అజయ్ సంతోష్ 9వ తరగతి విద్యార్థి చదరంగంలో అంతర్జాతీయ ప్రమాణాన్ని (ఐఎం నార్మ్) సాధించాడు. ఈనెల 9 నుంచి 17వ తేదీ వరకు స్లోవేకియా దేశంలో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ చెస్ టోర్నమెంటులో అజయ్ సంతోష్ 2400 ఫిడే ఎల్లో రేటింగ్ అవరోధాన్ని అధిగమించాడు. జూన్ 2024లో కజకిస్థాన్ దేశంలోని అల్మటీ నగరంలో జరిగిన ఆసియా యూత్ ఛాంపియన్ షిఫ్ అండర్-18 విభాగంలో దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. అజయ్ చూపిన ప్రతిభతో భారత జట్టు ఓపెన్, ర్యాపిడ్ విభాగాల్లో రజత పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా రెంటచింతల గ్రామపెద్దలు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు అజయ్ సంతోష ను అభినందించారు. అజయ సంతోష్ తండ్రి వెంకట మయూర్ బాబు నోయిడాలో ఓ సొంత సివిల్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. పోటీల్లో బంగారు, రజత, కాంస్య పతకాలతో పాటు నగదు బహుమతులను నిర్వాహకులు చీఫ్ ఆర్బిటర్ ఐఏ దివియక్, రస్టిస్లావ్ అందించారని అజయ్ సంతోష్ తాత ఎపిస్ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఉడుముల సాంబశివా రెడ్డి తెలిపారు.

## టిడ్కో గృహాలు కొనటం, అమ్మటం నేరం

### కమిషనర్ చుక్కల గోవిందరావు, పట్టణ సిఐ పి రమేష్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** టిడ్కో గృహాలను అమ్మడం, కొనడం నేరమని కమిషనర్ సీహెచ్ గోవిందరావు, అర్బన్ సీఐ పి రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఇతర అధికారులతో కలసి టిడ్కో గృహాలను సందర్శించారు. పార్కులో పారిశుధ్య పనులు అమలౌతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు లబ్ధిదారుల నుంచి ఇళ్లను కొనుగోలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వెల్లడించారు. లబ్ధిదారులు ఆ గృహాలను వారి కుటుంబ అవసరాల కోసం వారు తాకట్టు పెట్టి డబ్బులు తీసుకోవడం నేరమన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం తాకట్టు పెట్టడం, కొనడం నేరం మన్నారు. ఎవరైతే తాకట్టు పెట్టారో, ఎవరైతే కొన్నారో వారిని విచారణ జరిపించి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వీరి వెంట ఎస్ ఐ పుల్లరావు, డీఈఈ వెంకటరమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు ఉన్నారు.

## మాట నిలబెట్టుకున్న బిజెపి



**వినుకొండ మేజర్ న్యూస్ :** కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు భారీగా నిధులను కేటాయించడం పట్ల భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.మొదటి నుంచి భారతీయ జనతా పార్టీ చెబుతున్నట్లుగా అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అన్నదానికి కట్టుబడి ఉన్నదని, దానికి తగినట్లుగానే ఈరోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు ప్రత్యేక సాయాన్ని అందిస్తున్నారని, భవిష్యత్తులో అమరావతి అభివృద్ధికి అవసరమైన అన్ని నిధులను కేటాయించబోతున్నట్లుగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తెలియజేశారని పేర్కొన్నారు. అదేవిధంగా ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని ప్రకటించారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం జీవనాడి పోలవరం అని, దానిని పూర్తి చేయడానికి కావలసిన నిధులు మొత్తం తాము సమకూరుస్తామని పేర్కొటం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని,పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తామని, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్, హైదరాబాదు బెంగళూరు పారిశ్రామిక కారిడార్అభివృద్ధి కూడా ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ లెనిన్,పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు,జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్,సీనియర్ నాయకులు చందలూరి వెంకట సుబ్బారావు,పట్టణ ఉపాధ్యక్షులు సుధా గణేష్ బాబు,గర్రె అనిల్, ప్రధాన కార్యదర్శులు కోట వెంకట సుధాకర్, అప్పల రాజా తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటప్పా రెడ్డి మృతి బాధాకరం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో గత 70వ దశకంలో ఇంగ్లీష్, సోషల్ స్టడీస్ మాస్టరు గా పనిచేసి అనంతరం ప్రధానోపాధ్యాయుడిగా రిటైర్ అయిన వై. వెంకటప్పారెడ్డి మాస్టారు మంగళవారం మృతి చెందినట్లు అరసం రాష్ట్ర నాయకులు కమ్మాలపాటి శరత్చంద్రజ్యోతి శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం శరత్ మాట్లాడుతూ వెంకటఅప్పారెడ్డి మాస్టారు అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్ది న మాస్టారు చనిపోవడం బాధాకరం అన్నారు.

# మట్టిలో కలిసిపోతున్న క్రీడా పరికరాలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** చక్కని ఆరోగ్యం కోసం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు మట్టిలో కలిసిపోతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు చుట్టుగుంట వాకింగ్ ట్రాక్ లో కొంత కాలం క్రితం వాటిని ఏర్పాటు చేశారు. నడక అనంతరం చిన్నారులు, పెద్దలు అందరూ కలిసి కొద్దిసేపు ఆ పరికరాలు తో వ్యాయామం చేస్తూ ఉండేవారు. చుట్టుగుంట వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నాయని భావంతో... క్రీడా పరికరాలను తొలగించి పక్కన పడేశారు. సుమారు సంవత్సరకాలం దాటినా ట్రాక్ నిర్మాణ పనులు పూర్తికాలేదు. అసంపూర్తి పనులతో నే అధికారులు వదిలేశారు. దీనివల్ల క్రీడా పరికరాలు కూడా పక్కన గుట్టగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం అవి తుప్పు పట్టి మట్టిలో కలసిపోతున్నాయని 31 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరావు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక వాకర్స్ పువ్వాడ వెంకటేశ్వరరావు, రమణ, కొక్కెర శ్రీనివాస్ లతో కలసి మంగళవారం అయిన పరిశీలించారు. సమస్య పరిష్కారం కోసం నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు వెంకటేశ్వర రావు తెలిపారు.

# చంద్రబాబు కృషి ఫలితంగానే రాష్ట్రానికి ప్రత్యేక నిధులు

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, సంప్రదింపుల ఫలితంగానే ఎన్నో ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లోనే ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగాయని హర్షం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలు గుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కేంద్ర బడ్జెట్లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు ప్రత్తిపాటి. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చూపిన అసమర్థతకు, చంద్రబాబు అనుభవం, ముందు చూపునకు ఇదే నిదర్శనమన్నారాయన. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, కేంద్రంలో పదవుల కన్నా రాష్ట్రాభివృద్ధి మాత్రమే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలకు అర్థం కూడా ఇప్పుడు అందరికీ అర్థం అవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వారాల వ్యవధిలోనే వచ్చిన కేంద్ర బడ్జెట్ నుంచి అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో వెనకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, పారిశ్రామిక నడవా అభివృద్ధికి తోడ్పాటు సాధించడం అభివృద్ధిపై తమకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు ప్రత్తిపాటి. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారాయన. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు ప్రయత్నాలకు ఇది ట్రైలర్ మాత్రమే అని, రానున్న అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ను అన్నింటా అగ్రస్థానంలో నిలపడమే ఆయన లక్ష్యమన్నారు ప్రత్తిపాటి. ముఖ్యమంత్రిగా దిల్లీ వెళ్లేటప్పుడు రాష్ట్రానికి ఏం తేవాలి? అందుకోసం ఎలా ప్రయత్నించాలి? నిధులు పథకాలు ఎలా సాధించుకోవాలి? అనే అంశాలపై జగన్ ఇకనైనా చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు ప్రత్తిపాటి. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడం, తర్వాత ప్రజలు అందించిన అద్భుతమైన ఆధిక్యాలతో ఇదంతా సాధ్యమైందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్ల తర్వాత కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ కలిసి రావాలని, అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని సూచించారు.

## ప్రత్తిపాటి ఆదేశాలతో కదిలిన మున్సిపాలిటీ యంత్రాంగం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గత నెల రోజుల నుండి మున్సిపాలిటీ పనితీరు పై పలు మార్లు సమీక్షలు నిర్వహించి, పట్టణంలో తాగు నీరు, వీధి దీపాలు, శానిటేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం మునిసిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు శానిటేషన్ పనితీరును ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్మశానం, వేలూరు రోడ్డు, మార్కెట్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, పురుషోత్తమ పట్నం లోని పశు వుల ఆసుపత్రి వద్ద డ్రెయిన్ ను పరిశీలించి శానిటరీ ఇన్స్పెక్టర్ లకు పలు సూచనలు చేశారు. నెల రోజుల వ్యవధిలో పట్టణ శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రత్తిపాటి పుల్లారావు చేసిన సూచనలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరం పని చేస్తామని, ప్రజలు ఈ ప్రయత్నానికి తమ వంతు సహకారం అందించాలని మునిసిపల్ కమిషనర్ ఈ సంధర్భంగా కోరడం జరిగింది.కార్యక్రమంలో మునిసిపల్ ప్రతిపక్ష నేత గంగా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మురకొండ మల్లిబాబు, అజారుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు కృషి ఫలితంగానే నిధులు : కొమ్మాలపాటి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, సంప్రదింపుల ఫలితంగానే ఎన్నో ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లోనే ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగాయని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు . అయిదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చూపిన అసమర్థతకు, చంద్రబాబు అనుభవం, ముందు చూపునకు ఇదే నిదర్శనమన్నారాయన. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, కేంద్రంలో పదవుల కన్నా రాష్ట్రాభివృద్ధి మాత్రమే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలకు అర్థం కూడా ఇప్పుడు అందరికీ అర్థం అవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వారాల వ్యవధిలోనే వచ్చిన కేంద్ర బడ్జెట్ నుంచి అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో వెనకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు సాధించడం అభివృద్ధిపై తమకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారాయన. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు ప్రయత్నాలకు ఇది ట్రైలర్ మాత్రమే అని, రానున్న అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ను అన్నింటా అగ్రస్థానంలో నిలపడమే ఆయన లక్ష్యమన్నారు.ముఖ్యమంత్రిగా దిల్లీ వెళ్లేటప్పుడు రాష్ట్రానికి ఏం తేవాలి? అందుకోసం ఎలా ప్రయత్నించాలి? నిధులు పథకాలు ఎలా సాధించుకోవాలి? అనే అంశాలపై జగన్ ఇకనైనా చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడం, తర్వాత ప్రజలు అందించిన అద్భుతమైన ఆధిక్యాలతో ఇదంతా సాధ్యమైందన్నారు. ఐదేళ్ల తర్వాత కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ కలిసి రావాలని, అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని సూచించారు.

# చంద్రబాబుకు జగన్‌కు తేడాను చాటి చెప్పిన కేంద్ర బడ్జెట్

- **ఊసరవెల్లులు సైతం సిగ్గుపడేలా జగన్ రెడ్డి వ్యవహార శైలివుంది**
- **కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యంపై హర్షం వ్యక్తం చేస్తున్నా**
- **ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మధ్య తేడా ఏంటో కేంద్ర బడ్జెట్ కేటాయింపులు స్పష్టంగా చాటి చెప్పాయని తెలుగుదేశం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.సమర్థుడి చేతుల్లో రాష్ట్రం ఉంటే ఎలా ఉంటుంది, జగన్ లాంటి అసమర్థుల వల్ల ఎంత నష్ట పోయిందో మంగళవారం ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియజేసారు. ఈ ప్రకటన ద్వారా జీవీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడంపై అవాకులు, చవాకులు పేలిన వారికి ఈ కేటాయింపులు చెంపపెట్టులాంటి సమాధానం కూడా ఇచ్చాయన్నారు.కేంద్రబడ్జెట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతికి పదిహేను వేల కోట్ల ఆర్థికసాయం ప్రకటన చేయటం,భవిష్యత్‌లోనూ అవసరం మైన మేర అదనపు నిధులు ఇస్తామన్న హామీపై ఎమ్మెల్యే కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.మోదీ ప్రభుత్వం 3.0 ప్రవేశ పెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌లోనే ఏపీని ప్రత్యేకంగా చూడడం కేంద్రంలో రాష్ట్రానికి పెరిగిన ప్రాధాన్యం, చంద్రబాబు నాయత్వానికి తార్కాణంగా పేర్కొన్నారు.రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అన్నివిధాల సహకరిస్తామనడం ఎంతో విశ్వాసం ఇచ్చిందని,తిరిగి రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయన్న నమ్మకం కలుగుతోం దన్నారు. కేంద్ర బడ్జెట్‌కు ముందు రెండుసార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలు చేయడం, తెలుగుదేశం పార్టీ ఎంపీలకు శాఖల వారీగా ఢిల్లీలో పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడం కూడా కలిసి వచ్చిందన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ కింద నిధులు కేటాయించడం,ఓర్వకల్లు,కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాలకు ఆర్థికసాయం ఎంతో ఉపయోగ పడనున్నాయని తెలిపారు.అయిదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా హయాంలో ఇందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితులు చూశామని,మనకు న్యాయంగా రావాల్సిన వాటిని కూడా సాధించుకోలేని అసమర్థ ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారని ఎద్దేవా చేశారు.ఇరవై సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లి కేసుల గురించి వాళ్ల కాళ్లు,వీళ్ల కాళ్లు పట్టుకోవడం తప్పితే ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించని జగన్‌కు అతడి పార్టీకి ప్రస్తుతం చంద్రబాబు కూటమి ప్రభుత్వం సాధిస్తున్న ప్రయోజనాల గురించి అర్థమయ్యే అవకాశం కూడా లేదని చురకలు వేశారు. ఊసరవెల్లులు సైతం సిగ్గుపడే స్థాయిలో రోజుకో రంగు మార్చుతూ,పూటకోవేషం వేస్తోన్న జగన్ రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని జీవీ తెలిపారు.2019 ఎన్నికలకు ముందు ఇలానే వీధివీధిలో వీరాంగాలు వేసి,ఆనక ఢిల్లీలో జగన్ పెట్టిన పొర్లు దండాలను ఇంకా ఎవరు మర్చిపోలేదని ఎద్దేవా చేశారాయన. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన సమయంలో ఏరోజైనా కేసులు, కాంట్రాక్టులు తప్ప రాష్ట్రం,రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించారా అంటూ వైకాపాకు,ఆ పార్టీ అధినేత జగన్‌కు ఆంజనేయులు సూటిగా ప్రశ్నలు సంధించారు.దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందనడానికి జగన్ మాటలు అతికినట్లు సరి పోతాయని ఎద్దేవా చేశారు.

# ఎన్టీఆర్ దిమ్మె విధ్వంసం దుర్మార్గం : యాగంటి మల్లికార్జునరావు



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని 24వ వార్డులో ఉన్న ఎన్టీఆర్ దిమ్మెను గుర్తుతెలియని దుండగులు స్వల్పంగా ధ్వంసం చేశారు.దీనిపై మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ దిమ్మెను వైసీపీ మూకలే ధ్వంసం చేశారని,ఇది చేతగాని దుర్మార్గపు చర్య అని పాల్పడడం దుర్మార్గమని అన్నారు. పట్టణంలోని 24వ వార్డు పోలేరమ్మ టెంపుల్ ఏరియాలో పగలగొట్టిన ఎన్టీఆర్ దిమ్మెను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జునరావు విలేకరులతో మాట్లాడుతూ నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన దాడులు, దౌర్జన్యాలు, విధ్వంసాలతో సాగిందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాల్సిన జగన్ కక్షపూరిత రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. అందుకే 151 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు ప్రజలు పరిమితం చేసినా వైసిపి నాయకులకు ఇంకా కనువిప్పు కలగలేదన్నారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను కూడా రప్పించలేని సీఎంగా జగన్ చరిత్రకెక్కాడన్నారు. నేటి సీఎం చంద్రబాబు పాలన చేపట్టిన నెల రోజులోనే పరిశ్రమలు నెలకొల్పేందుకు పారిశ్రామికవేత్తలు క్యూ కడుతున్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాచర్లలో వైసిపి నాయకులు గతంలో ఎన్టీఆర్ విగ్రహాలు విధ్వంశానికి పాల్పడిన సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. మాచర్ల నియోజకవర్గంలో . కాల్చడం, కూల్చడం, పేల్చడం తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిందో వైసిపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. అయినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదని, ఇంకా విధ్వంసాలకు పాల్పడుతూనే ఉన్నారన్నారు. కక్షపూరిత రాజకీయాలు మా నైజం కాదనీ, సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంయమనం పాటిస్తున్నారన్నారు. వైసిపి మాదిరిగా టిడిపి నాయకులు కూడా కక్షపూరితంగా వ్యవహరిస్తే పరిస్థితి మరోలా ఉంటుందని ఆయన హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా టిడిపి పాలన జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి పాలనలో మాచర్లలో అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. వైసిపి మూకలు తమ వైఖరిని మార్చుకోవాలన్నారు.ప్రశాంతంగా ఉన్న మాచర్లలో అలజడులు సృష్టించాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. పోలీసులు ఘటనపై అక్కడున్న సిసి కెమెరా ద్వారా బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట తిక్కన కొండలు, వంగఏపరపఉ కోటేశ్వర రావు, వీరు, షేక్ మస్తాన్, గాజుల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయం జరగలేదు

## పేద ప్రజల బడ్జెట్ కాదిది : సీపీఐ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు ఏమాత్రం పనికి వచ్చే బడ్జెట్ కాదని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం సోమవారం నాడు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ ఈ బడ్జెట్ రాష్ట్రంలో పేద ప్రజలు,కార్మికులు,కష్టజీవులకు,మధ్యతరగతి వేతన జీవులకు ఏమాత్రం ఆనందం కలిగించే విషయం కాదని అన్నారు.గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి చేసిన పది లక్షల కోట్ల రూపాయల అప్పులకు సంవత్సరానికి 50 వేల కోట్లు వడ్డీ కిందే కట్టవలసి వస్తుందని ఆ వడ్డీ మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తే ఈనాటి వరకు విభజన హామీల మేరకు చట్ట ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధుల లేమి కొంత వూరట కలిగించేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా ప్రత్యేక ప్యాకేజీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని సంతృప్తి పరచాలని ప్రయత్నించడం, అలాగే రాష్ట్రంలోని ప్రధాన పరిశ్రమ విశాఖ ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించకపోవడం అనుమానించవలసిన పరిస్థితి ఉందని ఈనాటికి నరేంద్ర మోడీ,అమీషాలు గాని విశాఖ ఉక్కును ప్రైవేటీకరించబోము అని చెప్పడం లేదని అన్నారు.అమరావతికి 15 వేల కోట్లు కేటాయించడం కొంత హర్షించదగిన విషయమే అయినప్పటికిని విశాఖ రైల్వే జోన్,కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు స్పష్టంగా పేర్కొనలేదని ఆయన విమర్శించారు. నిరుద్యోగులకు నిరాసే మిగిలిందని, రాష్ట్ర అభివృద్ధికి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు కేంద్రం రాష్ట్రానికి తగిన నిధులు కేటాయించలేదని ఆయన విమర్శించారు. పెట్టుబడిదారుల స్వర్గధామంగా దేశంలో నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్ ఏ మాత్రం పనికిరాదని ఆయన కేంద్రాన్ని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర అభివృద్ధికి కావలసిన నిధులను పోలవరం ప్రాజెక్టుకు నిర్వాసితులకు ఇవ్వవలసిన నిధులను వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయాలని ఆయన కోరారు.

## కొనసాగుతున్న కుష్ఠు వ్యాధి సర్వే



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని క్రోసూరు, దొడ్లీరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్నీ గ్రామాలలో ఈ నెల 18వ తేదీ నుండి కుష్ఠు వ్యాధి సర్వె నిర్వహిస్తున్నారు. ఒంటిపై ఏమైనా స్పర్శ లేని మచ్చలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా పలు కుష్ఠువ్యాధి లక్షణాలును గురించి అవగాహన కల్పించారు. సందేహం ఉన్న వ్యక్తులు సమీపంలోని ఆసుపత్రికి వచ్చి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో ఆసుపత్రి విస్తరణ అధికారి శిఖ శాంసన్, పలువురు ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..

## క్రోసూరులో సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపిక



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** వచ్చే నెల 10,11,12వ తేదీలలో జరగనున్న సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ కొరకు మంగళవారం క్రోసూరు సెయింట్ అన్స్ పాఠశాలలో సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించడం జరిగింది.ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి సుమారు 170 మంది క్రీడాకారులు హాజరు కాగా బాలుర, బాలికల జట్లను ఎంపిక చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.శివపార్వతి, సెయింట్ అన్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మేరీరజిత, రాష్ట్ర ట్రెజరర్ ఫోన్. నరసింహారెడ్డి, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని సదరు ఎంపిక అయిన క్రీడాకారులను అభినందనలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన, గ్రామసభలు



**కారంపూడి, మేజర్ న్యూస్ :** మండలంలోని వేపకం పల్లి, పెద్ద కొదమగుండ్ల, గాదెవారిపల్లి, చిన్న కొదమ గుండ్ల గ్రామాలలో స్వచ్ఛభారత్ జలజీవన్ మిషన్ సీజనల్ వ్యాధుల పైన ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరిగింది.ఈ యొక్క గ్రామ సభలలో స్వచ్ఛభారత్ పథకం కింద 100% మరుగుదొడ్లు అదేవిధంగా గ్రామాలలో తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించి ప్రాసెసింగ్ చేసి ఎరువులు తయారు చేయాలని మరియు గ్రామపంచాయతీలలో మురుగు కాలువల పూ డికలు తీయించాలని వాటర్ ట్యాంకులు వారానికి ఒకసారి శుభ్రం చేయించాలని,గ్రామాలలో బ్లీచింగ్ చెల్లించాలని, ఫాగింగ్ మిషన్లతో దోమలు రాకుండా స్ప్రే చేయించాలని ఈవోపీఆర్డి సత్యప్రసాద్ సూచించారు. పెద్ద కోదమగుండ్లలో జరిగిన గ్రామసభలో గ్రామ సభకు లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో గాదివారిపల్లె హాస్పటల్ సిహెచ్ఓ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఎలాంటి ఆరోగ్య సమస్యలు వెంటనే ఏఎన్ఎంలకు చెప్పారు. వేపకం పల్లి గ్రామ సభలో గ్రామ పెద్దలు కోటేశ్వరావు, మల్లయ్య శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఆయా గ్రామసభలలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రాజు, కరుణాకర్ పంచాయతీ కార్యదర్శులు రామరాజు, రాజేష్ బాబు చెన్నకేశవరెడ్డి, వెంకటరమణ ఇతర సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో నిధులు కేటాయింపుపై హర్షం..

**ఫిరంగిపురం మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్ సమావేశంలో ఆంధ్ర రాష్ట్రానికి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల ఫిరంగిపురం మండల బిజెపి హర్షణ వ్యక్తం చేస్తుంది ముఖ్య మంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే లక్ష కోట్ల రూపాయలు అడుగగా అందుకు కేంద్రం సానుకూలంగా స్పందించి మొదటి విడతగా 15 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించడం పట్ల బిజెపి హర్ష వ్యక్తం చేస్తుంది మండల అధ్యక్షుడు ఫిరంగిపురం మండల అధ్యక్షుడు విశ్వనాధుని హరిబాబు ఆధ్వర్యంలో అత్యవసర సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వి.హరిబాబు, ఆర్.నారాయణకృష్ణ, గొర్రెపాటి చంద్రశేఖర రావు, కోటి చంద్రశేఖర్ రెడ్డి, బి.చిన్నప్ప, పెదపట్ల జోజప్ప, పి.చిట్టిబాబు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడటం అభినందనీయం



క్రోసూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీయువకులకు 40 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించి ఉపాధిని కల్పించాలని ప్రభుత్వం ముందుకురావడం అభినందనియమని టీడీపీ సీనియర్ నాయకులు కాంద్రు కాశియ్య అన్నారు. గ్రామీణభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో యువతకు స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్, అడ్మిన్స్టటివ్ సెల్స్ సూపర్ వైజర్, విజువల్ మార్చండైజర్ అనే కోర్సులలో 4 నెలలపాటు ఉచిత శిక్షణ, ఉచిత వసతి కల్పించనున్నమన్నారు. శిక్షణ అనంతరం పలు కంపెనీ లలో ఉపాధిని కల్పిస్తారన్నారు. డిగ్రీ విద్యార్హత కలిగిన 30 సంవత్సరాలలోపు యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు జాబ్ కో ఆర్డినేటర్ 9010585360 నెంబర్లు లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుముల వెంకటరామిరెడ్డి, నలజాల కోటేశ్వరరావు, దుద్దుల యోహాను, తోక వెంకట్రావు, మల్లాల రామాంజినేయులు, మన్నెం శ్రీనివాస్, కొమ్మినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న మహిళకు కొమ్మాలపాటి పరామర్శ



క్రోసూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని శివ హాస్పిటల్ నందు క్రోసూరు మండలం అనంతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు దుళ్ల సాంబశివరావు అమ్మగారు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కి వెళ్లి వారిని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పరామర్శించి ధైర్యం చెప్పారు... మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## ప్రముఖ హాస్య కళాకారుడు మృతి



వినుకొండ మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన ప్రముఖ హాస్యకళాకారుడు కట్టెంపూడి జయప్రకాష్(71)సోమవారం రాత్రి మృతి చెందారు.ఈయన డిగ్రీ వరకు చదువుకొని వినుకొండ సీనియర్ న్యాయవాది అల్లు శివరామయ్య వద్ద గుమస్తాగా చాలా కాలం పని చేశారు.వీరు సాహిత్య రంగంలోనూ చిన్నచిన్న నాటికలు రచించడం రాయటం దర్శకత్వం వహించడం చేస్తుండేవారు. ఈయన వినుకొండ పరిసర ప్రాంతాల్లో అభినవ దుర్యోధన అనే హాస్య ఏకపాత్రాభినయాన్ని ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి అనేక మందిని తను హాస్య చతురుతో ఆనందింపజేశారు.ఇటీవల కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన మృతి చెందారు.వీరికి ప్రముఖ భాగవతార్ వీరగంధం సుబ్బారావు తో సాన్నిహిత్యం,ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు, ఆత్రేయలతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతూ సంబంధాలను కొనసాగించేవారు. వీరు మృతికి పట్టణానికి చెందిన కళాకారులు,సాహితీ వ్యక్తులు, బంధుమిత్రులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## నేడు హస్నాబాద్ గ్రామంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

క్రోసూరు, మేజర్ న్యూస్ : ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా సొంత ఖర్చులతో ప్రజా సేవ చేస్తున్నారు మాగులూరి భాను ప్రకాష్. మండలంలోని హసనాబాద్ గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాగులూరి ఫౌండేషన్ అధినేత ఎన్నారై భాను ప్రకాష్ తెలిపారు. మాగులూరి ఫౌండేషన్ సహకారంతో మరియు, గుంటూరు అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించ బోతున్నట్లు చెప్పారు. ఉచిత వైద్య కంటి పరీక్షలు నిర్వహించటమే కాకుండా ఉచితంగా ఆపరేషన్లు, మందులు, ఉచిత కళ్ళజోళ్ళు ఇవ్వటం జరుగుతుం దన్నారు. ఈ సదవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీపై ప్రత్యేక దృష్టి హర్షనీయం



పెదకూరపాడు, మేజర్ న్యూస్: నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏపీకి ప్రకటించిన వరాలు ఐదేళ్ల సమస్యలకు జవాబిచ్చేలా విశ్వాసం కల్పించిందన్నారు. ఎన్నికల్లో ఏపీకి న్యాయం చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, చెప్పిన విధంగానే అమరావతికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం అభినందనీయం అన్నారు.పోలవరం ప్రాజెక్టు పూర్తికి సహకారం, వెనుకబడిన జిల్లాలు అభివృద్ధికి ప్రత్యేక నిధులు, ప్రజల్లో విశ్వాసం కల్పించాయన్నారు.ఏపీకి కేంద్రం సరైన గుర్తింపు, గౌరవం కల్పించిందని, ఏపీకి ఇది ఒక శుభ పరిణామం అని, కేవలం ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ వలన సాధ్యపడిందని అన్నారు. ఏపీకి నిధులు కేటాయించడంపై ప్రత్యేకించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అదేవిధంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.

## రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకే జగన్ ఢిల్లీ నాటకం

### అసెంబ్లీని వదలి ఢిల్లీలో ధర్నాలంటే ప్రజలు హర్షించరు
### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కరించే వేదిక అసెంబ్లీ కు హాజరుకాకుండా వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు కొత్తగా ఢిల్లీ డ్రామాలు మొదలుపెట్టారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీను ప్రజలు ఘోరంగా ఓడించారని.. అయినా ఆ పార్టీ నాయకులకు ఇంకనూ సిగ్గు రాలేదని మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హత్యాచారాలు ఎక్కువయ్యాయంటూ గగ్గోలు చేస్తూ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ వీధుల్లోకెళ్లి కొత్త నాటకం ఆడేందుకు మొదలుపెట్టారని ధ్వజమెత్తారు.

**అసెంబ్లీ వదిలేసి ఢిల్లీలో ధర్నాలా...**

రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలుంటే వదిలేసి ఢిల్లీ వచ్చి ధర్నా చేస్తానని చెబుతున్న వైఎస్ జగన్ తనపై ఉన్న కేసుల నుంచి తప్పించుకునేందుకు ఈ నాటకాలు ఆడుతున్నారని బాలాజి అన్నారు.రాష్ట్ర సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తే ఆంధ్ర ప్రజలు వింటారని.. కానీ జగన్ ఢిల్లీ వచ్చి నాటకాలు ఆడతామంటే విశ్వసించరని స్పష్టం చేశారు. ఐదేళ్లలో చేసిన తప్పులు బయటకు వస్తాయనే భయంతో.. వాటి నుంచి తప్పించుకోవడానికే జగ న్ ఢిల్లీలో డ్రామాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక విమర్శలు చేయడం, రాష్ట్రపతి పాలన కోరడం దొంగే దొంగా అన్నట్లుందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య, ఇతర మేరే ఇతర ప్రజా సమస్యలైనా అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉండగా, తన ఉనికి కాపాడుకోవడానికి ఢిల్లీలో ధర్నాలంటూ పలాయనం చిత్తగించటం శోచనీయమన్నారు.

# విద్యుత్ వైరు తెగిపడి రైతు మృతి





మాచర్ల, మేజర్ న్యూస్ : పొలంలో పనిచేస్తున్న రైతుపై విద్యుత్ వైరు తెగిపడి మృతి చెందిన ఘటన మాచర్ల మండలంలోని పశువేముల గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం గ్రామానికి చెందిన దోసపాటి శ్రీహరి (65) దతన పొలంలో పని చేస్తుండగా పైన ఉన్న 11 కెవి విద్యుత్ వైరు తెగి శ్రీహరి పై పడింది దీంతో శ్రీహరి అక్కడికక్కడే మృతి చెందాడు అక్కడే పని చేస్తున్న కొంతమంది వ్యక్తులు అక్కడికి వెళ్లి చూసేసరికి శ్రీహరి విద్యుత్ వైర్ పై పడి ఉండి శరీరమంతా కాలిపోయి ఉన్నట్లు తెలిపారు. వెంటనే అక్కడ ఉన్న రైతులు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విషయం తెలుసుకున్న విజయపురి సౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు శ్రీహరికి భార్య కాంతమ్మ ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచ్చల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం మంగళవారం సాయంత్రం స్వగ్రామానికి తీసుకువెళ్లారు.

## ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఏఈ



నూజెండ్ల, మేజర్ న్యూస్ : వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ మంగళవారం వివరించారు. తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోరాదని తెలిపారు. విద్యుత్తు లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదన్నారు.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్ములు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాదని ఆయన సూచించారు. బయటపెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని తెలిపారు. చిన్న పిల్లలు కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలని జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని, గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని ఆయన వెల్లడించారు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువులు ముట్టవలెను అని తెలియజేశారు. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు "డిష్" కనెక్షన్ తీసి వేయవలెనని అన్నారు. వర్షం పడుచున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్,వాటర్ మోటార్స్ మరియు కంప్యూటర్ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## బొందిలిపాలెం అమ్మవారి ఆలయంలో చోరీ

### హుండీల్లోని నగదు,అమ్మవారి చీరలు, సిసి కెమెరాలు, హార్డ్ డిస్క్ అపహరణ

శావల్యాపురం, మేజర్ న్యూస్ : మండలంలోని బొందిలిపాలెం గ్రామంలోగల అడవి పేరంటాలమ్మ అమ్మవారి ఆలయం లో సోమవారం రాత్రి చోరీ జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆలయంలోని హుండీని పగలగొట్టి నగదు,బీరువా పగులగొట్టి బీరువాలో ఉన్న అమ్మవారి చీరలు,సిసి కెమెరాలు,హార్డ్ డిస్క్ దుండగులు అపహరించుకు వెళ్లినట్లు తెలిపారు. ఈవో వెంకట రెడ్డి మేరకు ఎస్ ఐ సిహెచ్ సురేష్ పర్యవేక్షణ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మధుమేహగ్రస్తులు కంటి జాగ్రత్తలు వహించాలి

## డయాబెటిక్ రెటినోపతి కంటి పరీక్షలు చేయించుకోవాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ కళ్లపట్ల మరింత జాగ్రత్తలు వహించాలని, ఒకవేళ మధుమేహం కలిగినట్లయితే కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎల్వీ.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, విజయవాడ యొక్క రెటీనా స్పెషలిస్ట్ డాక్టర్ ఆదిత్య కపూర్ మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నేత్ర వైద్యులు డాక్టర్ ఆదిత్య కపూర్ సూచించారు. ఈ మేరకు విజయవాడ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రెటీనా స్పెషలిస్ట్ డాక్టర్ ఆదిత్య కపూర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నున్న మధుమేహ (డయాబెటిక్స్) వ్యాధి కలిగిన వారిలో 17 శాతం మంది భారతదేశంలోనే ఉన్నారన్నారు. సుమారు 77 మిలియన్ల మంది భారతీయులు మధుమేహం తో బాధపడుతున్నట్లు గుర్తించారని, ఈ సంఖ్య 2045 నాటికి 125 మిలియన్లకు చేరవచ్చునని భావిస్తున్నారన్నారు. డయాబెటిక్ రెటినోపతి " అనేది కళ్ళను ప్రభావితం చేసే ఒక తీవ్రమైన సమస్యగా పేర్కొన్నారు. దీనికి సకాలంలో చికిత్స అందించక పోతే దృష్టిని కోల్పోవచ్చును అన్నారు. చక్కెర స్థాయి రక్తంలో ఎక్కువ కావటం వలన రెటీనా రక్త నాళాలు దెబ్బతినటం వలన కాంతిని గ్రహించే శక్తిని కోల్పోతాయన్నారు. డయాబెటిక్ రెటినోపతి అనేది ఎలాటి లక్షణాలు కనిపించకుండా వృద్ధి చెందుతుందని, ముందస్తు చికిత్స ద్వారా నివారించ వచ్చునన్నారు. డయాబెటిస్ ఉన్న వారు ప్రతి సంవత్సరం కంటి పరీక్షలు చేయించవలసి ఉంటుందన్నారు. అయితే వ్యాధి తీవ్రతను బట్టి తరచుగా కంటి పరీక్షలు చేయాల్సి ఉంటుందని,గర్భిణీలు మొదటి త్రైమాసికంలో (3వ నెలలో) సమగ్ర నేత్ర పరీక్షలు చేయించుకోవట చాల అవసరం అన్నారు. డయాబెటిక్ రెటినోపతికి ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ లో చ ఇంట్రావిట్రియల్ ఇంజెక్షన్లు, లేజర్ ఫోటోకోగ్యులేషన్, అవసరమైతే శస్త్రచికిత్స చేసే వ్యవస్థ అందుబాటులో ఉందని తెలిపారు.

# విద్యాశాఖ మంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



**లోకేష్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ వర్క్ ఆర్ట్ అండ్ పిఈటి ఇన్స్ట్రక్టర్స్ జిల్లా అధ్యక్షులు నిశ్శంకర గాయత్రి**

**ఇబ్రహీంపట్నం, జులై 23, మేజర్ న్యూస్ :** నూతన జాతీయ విద్యా విధానం అమల్లో భాగంగా పాఠశాలల్లో ఆర్ట్స్, క్రాఫ్ట్ విద్యను ప్రోత్సహిస్తామని మంగళవారం అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రకటన చేయడం పట్ల వర్క్, ఆర్ట్, అండ్ పిఈటి ఇన్స్ట్రక్టర్స్ రాష్ట్ర యూనిటీ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా యూనిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివ కుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ కోర్సులను నిర్వీర్యం చేయాలన్న విధానంలో ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులను రద్దు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం ఈ కోర్సులకు పూర్వవైభవం తీసుకుని వచ్చి ప్రోత్సహించడం స్వాగతించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని మానసిక ఉల్లాసాన్ని, నైపుణ్యతను కలిగిస్తున్న క్రాఫ్ట్, ఆర్ట్ పార్ట్ టైం టీచర్ల సమస్యలను తమ రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివ కుమారి రెడ్డి మంత్రి సావధానంగా వివరించారని, ఆధ్వర్యంలోని త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన ప్రకటనతో రాష్ట్ర యూనిటీ తరపున విద్యాశాఖ మంత్రి యూనిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# గొంతు క్యాన్సర్ లక్షణాలపై అప్రమత్తత అవసరం

## ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎ.సత్య శ్రీనివాస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** నిరంతర గొంతు సమస్యలు, ఇతరత్రా లక్షణాలు గొంతు క్యాన్సర్ లక్షణాలపై అవగాహన అప్రమత్తత అవసరమని హెచ్‌సిజి క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎ సత్య శ్రీనివాస్ తెలిపారు. మన వేగవంతమైన ప్రపంచం తరచుగా మన స్వరాలను పరిమితికి మించి వినియోగించేలా చేస్తుంది. అధిక సమయం చేసే వీడియో కాల్‌లు మరియు ఆన్‌లైన్ సమావేశాల నుండి రద్దీగా ఉండే స్టేడియంలలో మా అభిమాన క్రీడా బృందాలను ఉత్సాహపరిచే వరకు, ఇటీవలి సంవత్సరాలలో మనం మన వాయిస్‌లను ఉపయోగించే విధానం చాలా మారిపోయింది. సాంకేతికత మనల్ని కనెక్ట్ చేస్తున్నప్పుడు, కమ్యూనికేట్ చేయడానికి అనుమతించే సున్నితమైన పరికరాన్ని నిర్లక్ష్యం చేయడం సులభం –అదే మన గొంతు. నిరంతరం గొంతు బొంగురుపోతున్నప్పుడు ఇది ప్రత్యేకంగా కనిపిస్తుందన్నారు. నిత్యం గొంతు బొంగురు పోవటం అనేది ఎవరినైనా ప్రభావితం చేసే ఒక సాధారణ పరిస్థితి. ఇది తరచుగా జలుబు లేదా మీ వాయిస్‌ని అతిగా ఉపయోగించడం వంటి చిన్న చికాకుల వల్ల వస్తుంది. కానీ కొన్ని సందర్భాల్లో, ఇది గొంతు క్యాన్సర్ వంటి మరింత తీవ్రమైన పరిస్థితికి సంకేతం కావచ్చు. మీ గొంతు బొంగురు పోవటం గురించి ఆందోళన చెందాల్సిన అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, సంభావ్య ప్రమాదాల గురించి తెలుసుకోవడం మరియు లక్షణాలు కొనసాగితే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. గొంతు బొంగురుపోవటంను అర్థం చేసుకోవడం బొంగురుపోవడం అనేది మీ వాయిస్ నాణ్యతలో మార్పు అన్నారు. ఇది మీ వాయిస్‌ను ఊపిరి పీల్చుకునేలా, గరగరలాడేలా లేదా ఒత్తిడికి గురిచేస్తుంది. ఇది మీ స్వరాన్ని పూర్తిగా కోల్పోయేలా చేస్తుంది.

అత్యంత సాధారణ కారణాలలో కొన్ని:

ఎగువ శ్వాసకోశ అంటువ్యాధులు: జలుబు, లారింగైటిస్ మరియు సైనసిటిస్ అన్నీ మీ స్వర తంతువులను చికాకుపరుస్తాయి, ఇది బొంగురుపోవడానికి దారితీస్తుంది.

స్వర ఒత్తిడి: ఎక్కువసేపు అరవడం లేదా పాడడం వంటి ద్వారా మీ గొంతును అతిగా ఉపయోగించడం వల్ల స్వర తంతువులు దెబ్బతింటాయి.

యాసిడ్ రిఫ్లక్స్: కడుపు లోని ఆమ్లాలు ఒక్కోసారి మీ గొంతులోకి వెనుక్కి రావటం స్వర తంతువులు ఇబ్బందికి గురవుతాయి.

అలర్జీలు: అలర్జీలు మీ గొంతులో మంటను కలిగిస్తాయి, ఇది బొంగురుపోవడానికి దారితీస్తుంది.

ధూమపానం: ధూమపానం స్వర తంతువులకు తీవ్ర ప్రమాదం కలిగిస్తుంది. ఇది గద్గద స్వరానికి దోహదపడుతుంది. బొంగురుపోవడం గురించి ఎప్పుడు ఆందోళన చెందాలి బొంగురుపోవడమనేది చాలా సందర్భాలలో తాత్కాలికం. కొన్ని రోజులు లేదా వారాలలో ఇది మెరుగుపడుతుంది అయినప్పటికీ, పరిష్కరించబడకపోతే, ఇది గొంతు క్యాన్సర్ వంటి మరింత తీవ్రమైన పరిస్థితికి సంకేతం కావచ్చునన్నారు మీ గొంతు బొంగురుపోవడంతో పాటు కిందివాటిలో ఏదయినా లక్షణం కనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలన్నారు. రెండు వారాల కంటే ఎక్కువ కాలం గొంతు బొంగురుపోవడంబీ గొంతు క్యాన్సర్ యొక్క అత్యంత సాధారణ హెచ్చరిక సంకేతం మీ మెడ లేదా గొంతులో ఒక కణితి కనిపించటం మింగడంలో ఇబ్బంది నిరంతర దగ్గు చెవినొప్పి వివరించలేని కారణాల చేత బరువు తగ్గడం గొంతు క్యాన్సర్ నిర్ధారణ మరియు చికిత్స గొంతు క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే చాలా వరకు చికిత్స చేయవచ్చు. ఇది ఎంత త్వరగా గుర్తిస్తే , విజయవంతమైన చికిత్స మరియు పూర్తి కోలుకునే అవకాశం మెరుగ్గా ఉంటుంది. మీ వైద్యుడు గొంతు క్యాన్సర్‌ను అనుమానించినట్లయితే, వారు అనేక రకాల పరీక్షలను ఆదేశించవచ్చు.

వీటిలో: లారింగోస్కోపీ: ఈ పరీక్ష ఒక సన్నని, తేలికపాటి ట్యూబ్‌ని ఉపయోగించి మీ స్వర తంతువులను చూడటానికి వైద్యుని అనుమతిస్తుంది.

బయాప్సీ: అనుమానాస్పద ప్రాంతం నుండి కణజాలం యొక్క చిన్న నమూనా తీసుకోబడుతుంది మరియు క్యాన్సర్ కణాల కోసం మైక్రోస్కోప్‌లో పరీక్షించబడుతుంది.

ఇమేజింగ్ పరీక్షలు: ఎక్స్-కిరణాలు, సిటీ, ఎమ్మారై, స్కాన్‌లు లేదా క్యాన్సర్ పరిధిని గుర్తించడానికి ఉపయోగించవచ్చునన్నారు. గొంతు క్యాన్సర్‌కు చికిత్స క్యాన్సర్ దశ మరియు రకాన్ని బట్టి ఉంటుంది. చికిత్స ఎంపికలు వీటిని కలిగి ఉండవచ్చు.

శస్త్ర చికిత్స: గొంతు క్యాన్సర్‌కు శస్త్రచికిత్స తరచుగా ప్రాథమిక చికిత్స. శస్త్రచికిత్స రకం కణితి యొక్క స్థానం మరియు పరిమాణంపై ఆధారపడి ఉంటుంది.

రేడియేషన్ థెరపీ: రేడియేషన్ థెరపీ క్యాన్సర్ కణాలను చంపడానికి అధిక-శక్తి కిరణాలను ఉపయోగిస్తుంది. కీమోథెరపీ: కెమోథెరపీ శరీరం అంతటా క్యాన్సర్ కణాలను చంపడానికి మందులను ఉపయోగిస్తుందని వివరించారు..

## అమ్మవారి ఆలయంలో భారీ అన్న వితరణ



**నందిగామ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** మండలంలోని అంబారుపేట గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి, ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాముల నందిగామ సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణ నడుమ శ్రీ సత్యమ్మ అమ్మవారి కి ప్రత్యేక అలంకరణలు కుంకుమార్చన పూజలు వైదిక సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు.. ఆలయ ప్రాంగణంలో శాకంబరీ ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్న వితరణ కార్యక్రమాన్ని మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరావు ప్రారంభించారు, ముందుగా శ్రీ సత్యమ్మ అమ్మవారిని దర్శించుకున్న వసంతకు ఆలయ ఈవో సీతారామయ్య అమ్మవారి పట్టు వస్త్రం,ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేతనకొండ ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో అలనాటి రామచంద్రుడు మూవీ టీం ప్రమోషన్




**ఇబ్రహీంపట్నం, జులై 23, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల లో అలనాటి రామచంద్రుడు మూవీ టీం ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మూవీ హీరో కృష్ణ వంశీ, హీరోయిన్ మోక్ష, డైరెక్టర్ చిలుకూరి ఆకాష్ రెడ్డి, నటీనటులు పాల్గొన్నారు. మూవీ ట్రైలర్ ను ప్రదర్శించారు అనంతరం హీరో హీరోయిన్లు చేసిన డాన్స్ ఆకట్టుకుంది. ఆగష్ట్ రెండో తేదీన ప్రపంచ వ్యాప్తంగా మూవీని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిల రెస్పాన్స్ చాలా బాగుందని ఇంత రెస్పాన్స్ ఉంటుందని తాము ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ సినిమాని చూసి విజయ వంతం చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎమ్ ఎమ్ కొండయ్య కి, సెక్రటరీ ఎమ్ మహేంద్ర నాథ్ కి, ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేంద్ర ప్రకటించిన బడ్జెట్ హర్షనీయం



**నందిగామ, జులై 23, మేజర్ న్యూస్:**గత ఐదు సంవత్సరాల వైయస్సార్ పార్టీ పాలనలో జగన్మోహన్ రెడ్డి అర్థంలేని విధానాలతో వెనుకబడినటువంటి ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రం నిధులు కేటాయించడంపై బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ రాజధాని లేనటువంటి రాష్ట్రానికి ఎక్కడా కూడా ఉపాధి అవకాశాలు కల్పించబడినటువంటి రాష్ట్రానికి ప్రజల డబ్బులతోనే ప్రజల ఓట్లు కొనుక్కోవచ్చు అనేటువంటి అనాలోచిత పాలనకు చరమగీతం పాడినటువంటి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తెలుగు వారి కోడలు నిర్మల సీతారామన్ ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిగా చక్కటి చేయూతనిచ్చి ఆదుకోవటానికి కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచింది.రాబోయే ఆర్థిక సంవత్సరానికి రాజధాని పూర్తి చేయడానికి 15 వేల కోట్లు అంతేకాకుండా వెనుకబడిన జిల్లాలకు ఆయా తామసాల ప్రకారం పోలవరం పూర్తి అవ్వటానికి ఎంత సహాయం అయినా చేయటానికి వెనకాడేది లేదని తెలుపుతూ పార్లమెంట్లో నిర్మల సీతారామన్ ప్రకటన ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో పాలకులలో ఉత్సాహం నింపింది.సహజంగానే ప్రతిపక్షాలకు ఇది కొంచెం బాధాకరమైన అంశమే అటు కాంగ్రెస్ పార్టీ ఇటు వైయస్సార్ పార్టీ సహజంగానే వ్యతిరేకంగా మాట్లాడటం బొక్కలు వెతకడం సహజంగా చేసే పని కాబట్టి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఇవన్నీ పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాం అన్నారు.

# మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పోర్టు, మేరీ టైం బోర్డు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు అభివృద్ధి పనుల్లో భాగంగా పోర్టు కనెక్టివిటీ రైల్ రోడ్డు మార్గాల ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ సమస్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ బందరు పోర్టు నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగవంతం గావించాలన్నారు. ముఖ్యంగా బందరు పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సమస్యలు పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. తదుపరి ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని, అనంతరం డ్రాఫ్ట్ డిక్లరేషన్ (డి డి) జారీ చేయాలని రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏవైనా కోర్టు కేసులు పెడితే అడ్విషన్ టైం లోనే నిబంధనలు సంపూర్ణంగా కోర్టుకు సమర్పించి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. తొలుత గత సమావేశపు మినిట్స్ అంశాల వారిగా తీసుకున్న చర్య నివేదికలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, పోర్టు ఎండి ప్రతాపరెడ్డి, మ్యారీ టైం బోర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, మెరైన్ డివిజన్ డిఈఈ ఎం. శివయ్య, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెంట్ తేజేశ్వరరావు, తాసిల్దారు వెంకటేశ్వరరావు, పోర్టు డిపిఆర్ కు సంబంధించి రైట్స్ ప్రతినిధులు విశ్వనాథన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్రానికి నిధులు కేటాయించిన సందర్భంగా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం ఎన్నికల్లో ఇచ్చిన మహోన్నత తీర్పును గౌరవించి, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు కేటాయించిన నరేంద్ర మోడీకి మంగళవారం మండలి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తమ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి ప్రత్యేకించి ప్రస్తావించి నిధులు కేటాయించడం హర్షదాయకం అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు కేటాయించడం, పోలవరం ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించడం రాష్ట్ర ప్రజలకు హర్షదాయకం అన్నారు. విశాఖపట్నం- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి సహాయం, గ్రామీణ అభివృద్ధి పథకాలకు రూ 2.66 లక్షల కోట్లు ప్రకటన, ఆక్వా సాగుకు ప్రోత్సాహం, పూర్వోదయ పథకం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక ప్రాజెక్టులు మంజూరు చేస్తామనే ప్రకటనలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. నీరు, విద్యుత్, రైల్వే,రోడ్లు, ప్రాజెక్టులకు దశల వారిగా నిధులు, రాష్ట్రంలో మౌళిక సౌకర్యాల కల్పనకు ఉపకరిస్తాయన్నారు. కూటమిలో బిజెపిని చేర్పించిన జనసేన పార్టీ అధినేత, డిప్యూటి సి.ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దూరదృష్టి, దార్శనికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, తమకే అధికార పదవులు వద్దని చెప్పి ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రం వైపు చూసేలా చేయడంతో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ఈ స్థాయిలో నిధులు మంజూరు సాధ్యం అయ్యిందన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ.మహేష్ తన పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం లయోలా కాలేజీ రోడ్, ఎన్టీఆర్ కాలనీ రోడ్, భాను నగర్, కేదరాశ్వర్ పేట ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా నాలుగో డివిజన్ లయోలా కాలేజ్ రోడ్డు దగ్గర తీసి ఉన్న సెల్ఫ్‌ని గమనించి, మేజర్ డ్రైన్ లలో కానీ సైడ్ డ్రైనలలో కానీ సిల్ట్ తీసిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆ సిల్ట్ వ్యర్థాలను తీసివేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి ఎన్టీఆర్ కాలనీ రోడ్డు పర్యటించి అక్కడ రోడ్లపై నిలిచి ఉన్న వాహనాలను గమనించి రోడ్ల పైన ఎటువంటి వాహనాలు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి వారి పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు పార్క్ చేసేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. సెయింట్ జోన్స్ స్కూల్ ఎన్టీఆర్ కాలనీ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లీకేజ్ గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 28వ డివిజన్ భాను నగర్‌లో ఉన్న జి వి ఎస్ శాస్త్రి పార్క్, పరిశీలించారు.

అక్కడ ఎండి పోయిన చెట్లును గమనించి వెంటనే ఆ చెట్లని తీసేటట్లుగా చర్యలు తీసుకోవాలని డిప్యూ టీ డైరెక్టర్ హార్టికల్చర్ కి ఆదేశాలు ఇచ్చారు. అక్కడ పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వ్యర్థాలను వెంటనే తొలగించాలని సానిటరీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 34 డివిజన్, ఫ్రూట్ మార్కెట్, కేదారేశ్వరపేట పర్యటించి పబ్లిక్ టాయిలెట్స్, డ్రైన్లు, శానిటేషన్ మెరుగుపరచాలని అక్కడున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకొనేటట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.



## ఎస్సీ, ఎస్టీ నిధులు మళ్లించకుండా కఠినమైన చట్టం

### అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, జులై 23, మేజర్ న్యూస్:** అసెంబ్లీలో ముందుగా ప్రశ్నోత్తరాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల అంశంపై ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలయ్యాయి. సమాజంలో వెనుకబడి ఉన్నారని అభివృద్ధి చేయడానికి అవసరం అని అదనపు నిధులు కేటాయిస్తూ.. వారి కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకు వచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను పారదర్శకంగా అమలు చేస్తామని జగన్ హామీతో సరిపెట్టారు. ఎంత పారదర్శకంగా అమలు చేశారంటే అసలు రూపాయి కూడా కేటాయించలేదు. వారికి చెందాల్సిన నిధులను దారి మళ్లించారు. వ్యక్తిగత అవసరాల కోసం పథకాల పేరుతో పంచి.. అవే సబ్ ప్లాన్ నిధులుగా మార్చారు. ఈ నిధులను దారి మళ్లించడం చట్ట విరుద్ధం కానీ వైసీపీ అదే చేసింది. ఎస్సీ, ఎస్టీలను ఘోరంగా మోసం చేసింది. ఎస్సీ, ఎస్టీల్ని వైసీపీ వంచించినంత ఘోరంగా మరే ప్రభుత్వం ఎప్పుడూ వంచించలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూట మి అధికారంలోకి రావడం సంతోషకరం అన్నారు. గతంలో ఎప్పుడైతే ఎస్సీ, ఎస్టీల సంక్షేమ జరిగిందో అదేవిధంగా మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుందని అన్నారు.

## జిల్లా ఎస్పీకి అభినందనలు తెలిపిన అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్:** నూతనంగా కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ గంగాధర్ రావు ని ఎస్పీ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ టౌన్‌లో రోడ్లపై పశువుల సంచారం చాలా ఎక్కువగా ఉన్నదని వాహనదారులు అనేకమంది తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని కనుక తమరు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించి పశువుల సంచారంపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరామన్నారు. అలాగే నాగ పోతురావు సెంటర్ నుండి జిల్లా పరిషత్ వెళ్లే రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఫుట్పాత్ ను కొంతమంది ఆక్రమించుకొని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని కనుక తమరు పై విషయాలు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మచిలీపట్నం కమిషనర్ తో సంప్రదించి ఈ సమస్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ ఆంధ్ర ప్రదేశ్ పడవల మోహన్ త్రినాధ్, కృష్ణజిల్లా ప్రెసిడెంట్ వెంపటి భవాని శంకర్, మచిలీపట్నం టౌన్ ప్రెసిడెంట్ హేమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ కిషోర్‌కు ఐక్యరాజ్య సమితి నుంచి ఆహ్వానం




**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా మోపిదేవి మండలం అడపావారి పాలెం గ్రామానికి చెందిన పండలనేని శివప్రసాద్ ద్వితీయ కుమారుడు కృష్ణ కిషోర్ కు అమెరికాలోని ఐక్యరాజ్య సమితిలో తన వాణి వినిపించే అద్భుత అవకాశం దక్కింది. ఐక్య రాజ్య సమితిలో ఉన్నత స్థాయి రాజకీయ సమూహం ముందు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ అనే అంశంపై అభిప్రాయాలు తెలిపేందుకు న్యూయార్క్ లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఈ ఆహ్వానం పంపింది. ఓ సామాన్య కుటుంబం నుంచి అమెరికాలో చదువుతున్న తెలుగువాడికి ఈ అవకాశం రావడం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10 నిమిషాలకు పైగా ప్రసంగించి అక్కడ ప్రతినిధులను ఆకట్టుకున్నారు.

# డ్రైనేజి, పారిశుధ్య పనులపై దృష్టి పెట్టాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ పరిధిలోని పారిశుధ్య, డ్రైనేజి పనులపై దృష్టి పెట్టాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నేత ఆది రాంమోహన్‌రావు కోరుతూ పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావుకు పంచాయితీ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. క్యాలెండర్లు, కాలాలు మారుతున్నాయి కానీ అభివృద్ధి పేరుతో ప్రగల్భాలు వల్లించిన పాలకులు మారుతున్నారు కానీ పారిశుధ్యం మాత్రం కిలో మీటర్ల వ్యవధిలో పడక వేయడంతో ప్రజలు అనారోగ్యపాలవ్వడం అవనిగడ్డ పంచాయితీ పరిధిలో షరా మామూలుగా మారింది. ఎంతో చారిత్రక ప్రాధాన్యత గల నియోజకవర్గంగా గొప్పగా చెప్పుకునే స్థానిక పాలకులు ప్రధాన కేంద్రంలో నెలకొంటున్న పారిశుధ్యంపై దృష్టి సారించకపోవడంతో ప్రజలు జ్వరాల భారీన పడుతున్నారని, నిత్యం కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని కనీసం స్థానిక మినరల్ వాటర్ ప్లాంట్లపై కూడా దృష్టి సారించకపోవడం అధికారుల పనితీరుపై స్థానిక ప్రజానికం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు పంచాయితీ తీసుకున్న చర్యలు శూన్యం. ప్రశ్నించే గొంతుకులు మూగబోయినట్లుగా పారిశుధ్యంపై ప్రశ్నించే వారే కరువవ్వడంతో డ్రైనేజి పూడిక తీత పనులు పంచాయితీ విస్మరించడం. వివిధ సీజనల్ వ్యాధులు సంభవించకుండా ముందస్తుగా పాటించవలసిన శానిటేషన్, బ్లీచింగ్ తదితర పారిశుధ్య పనులు చేపట్టడంలో అవనిగడ్డ పంచాయితీ నిర్వాహకులు విస్మరించడంతో పంచాయితీ పరిధిలోని పలు వార్డులోని ప్రజలు మరింత అనారోగ్యం పాలయ్యే ప్రమాదం లేకపోలేదని నిరంతరం కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్.టి.సి బస్ స్టాండ్ నుండి ఎ.ఎస్.ఆర్ కళ్యాణ మండపం వరకు గల డ్రైనేజి పూడిక తీత పనులు నిర్వహించాలని, రహదారులు జలమయం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అర్జీలో ఆది రాంమోహన్‌రావు తెలిపారు.

# పడకేసిన పారిశుధ్యం.. అంతర్గత రోడ్లు అధ్వానం







**కంచికచర్ల జూలై 23 మేజర్ న్యూస్ :** కంచికచర్లలో పారిశుధ్యం పడకేసింది అని చెప్పాలి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు పరిసరాలు తీవ్ర దుర్గంధంగా మారాయి. వసంత కాలనీ, ఇందిరా కాలనీ, హనుమాన్ పేట, మోడల్ కాలనీ, అంబేద్కర్, అరుంధతి కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. కనీసం నడవడానికి వీలు లేకుండా బురద కయ్యలుగా తయారయ్యాయి. స్థానిక పశువుల హాస్పిటల్ రోడ్డు లో రెండు రోజుల నుండి చెత్త తీయకయపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండటంతో పాదచారులు ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి దాపురించింది. అసలే వర్షాకాలం అందులో నిత్యం వర్షం కురుస్తుండటంతో పేరుకుపోయిన చెత్త తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ వారు ఎప్పటికప్పుడు చెత్తను ఎత్తివేయాలని పలుపురు కోరుతున్నారు. కనీసం కాలువలు పారుదల లేవు అవి తీయకపోయిన చెత్తను ఎత్తండి బాబు అని స్థానికులు వేడుకుంటున్నారు.

# జనరంజకంగా కేంద్ర బడ్జెట్



**ఇబ్రహీంపట్నం, జూలై 23, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2024– 2025 వార్షిక బడ్జెట్ జన రంజకంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా మైలవరం మాజీ శాసనసభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్రపీట వేసి అమరావతి నిర్మాణానికి రూ 15 వేల కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ హర్ష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు, జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు కూడా అవసరమైనన్ని నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని రమేష్ బాబు పేర్కొన్నారు. నేటి బడ్జెట్ గత పది సంవత్సరాలలో బడ్జెట్ లలో కంటే భిన్నంగా ఉందని ఆయన అన్నారు. బంగారం, వెండిపై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు పూరట అన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందుల ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అన్నారు. విభజన చట్టం ప్రకారం హామీలని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లు, అనుబంధ పరికరాలపై శాతం కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి పూరట లభించిందని అన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం, మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందించే దిశగా విశాఖ– చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక సాయం, హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, కొప్పర్తి– ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయించటం హర్షణీయమన్నారు. అదేవిధంగా ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే విధంగా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద బడ్జెట్లో నిధులు కేటాయించటం పట్ల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు జ్యేష్ఠ రమేష్ బాబు అభినందనలు తెలియజేశారు. అవసాన దశలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కు ఆక్సిజన్ ను అందించిన మాదిరిగా అవసరమైన నిధులు కేటాయించిన ఆర్థిక మంత్రి నిర్మలమ్మ కేటాయించిన నిధులను సత్వరమే విడుదల చేసి ఆంధ్ర ప్రదేశ్ ను ఆదుకోవాలని జ్యేష్ఠ రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు.

## బడ్జెట్ జన రంజకంగా ఉంది



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ జన రంజకంగా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు అన్నారు. ఈ సందర్భంగా పంతం వెంకట గజేంద్ర మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్ర పీట వేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్ష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని అన్నారు. నేటి బడ్జెట్ వ్యవసాయానికి పరిశ్రమలకు మహిళలకు యువతకు మధ్య తరగతి ప్రజలకు ఈ బడ్జెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని గజేంద్ర అన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని అలాగే మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15% కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి పూరట. కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం మంచి శుభ పరిణామం గజేంద్ర అన్నారు. మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమని బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు.

## కేంద్ర బడ్జెట్ జన రంజకం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024 2025 వార్షిక బడ్జెట్ జన రంజకంగా ఉందని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మంగళవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్ర పీట వేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్ష వ్యక్తం చేస్తారని బాలాజీ అన్నారు. ఎంతో కాలంగా ఎదురు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని బాలాజీ అన్నారు. నేటి బడ్జెట్ గత పది సంవత్సరాలు బడ్జెట్ కంటే భిన్నంగా ఉందని బాలాజీ అన్నారు. బంగారం వెండి పై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు పూరట అని బాలాజీ అన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అన్నారు. విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని బాలాజీ అన్నారు. మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15% కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి పూరట అని బాలాజీ అన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం కూటమి విజయమని బాలాజీ అన్నారు. మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమని బాలాజీ అన్నారు. రైల్వే బడ్జెట్లో గుంటూరు కృష్ణాజిల్లా లని అనుసంధానం చేసే రేపల్లె రైలు మార్గానికి నిధులు కేటాయించాలని బాలాజీ కోరారు.

## కేంద్ర బడ్జెట్ జనరంజకంగా ఉందని హర్షం వ్యక్తం చేసిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024 2025 వార్షిక బడ్జెట్ జన రంజకంగా ఉందని కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్ర పీటంవేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్ష వ్యక్తం చేస్తున్నారని రామకృష్ణ అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పోలవరం ప్రాజెక్టు పూర్తి బాధ్యత కేంద్రం తీసుకొని నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని అన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం, విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని అలాగే మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15% కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి పూరట, కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం మంచి శుభ పరిణామం అన్నారు. బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పేర్కొన్నారు.

## వైయస్ జగన్ సామాజిక న్యాయం మాటలకే పరిమితం



**నందిగామ, జూలై 23, మేజర్ న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయంపై చెప్పిన మాటలు ఆచరింపులో ఉండదని,పార్టీ పదవుల్లో సైతం బలహీన వర్గాలు జగన్ రెడ్డి కాన రాలేదని నంది గామ మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్ విమర్శించారు. మంగళవారం నాడు పట్టణ తెలుగు పార్టీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నా ఏస్సి నా ఎస్.టి నా బి.సి నామైనార్టీ అంటూ దీర్ఘాలు పలుకుతూ జగన్ రెడ్డి చేసే ప్రసంగాలన్నీ కేవలం మాటలకే పరిమి తం అని వీరాస్వామిన్ విమర్శించారు. ఏనాడు బడుగు బలహీన వర్గాలకు గురించి జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేయలేదని, వీరాస్వామిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం బలహీనవర్గాలను ఓటు బ్యాంక్ గా చూసే జగన్మో హన్ రెడ్డి అధికారంలోకి ఉన్న లేకపోయినా లేకున్నా తన సామాజివర్గానికి చెందిన వారికి పెద్ద పీట వేస్తూ బడుగులను మోసం చేస్తున్నారని వీరాస్వా మిన్ ఘాటుగా విమర్శిం చారు. నాడు అధికారంలోకి ఉన్నప్పుడు సొంత సామాజిక వర్గానికి ముఖ్య మైన పదవులు కట్టబెట్టిన జగన్మోహన్ రెడ్డి నేడు ఓడిపోయినప్పటికీ తన సామాజి వర్గానికి చెందిన రెడ్లకి పార్లమెంటరీ పార్టీ నేతగా వైవి సుబ్బారెడ్డి, లోక్సభ నేతగా మిధున మోహన్ రెడ్డి,రాజ్యసభనేతగా విజయసాయిరెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేతగా లీలఅప్పిరెడ్డిని నియ మించి తన నైజాన్ని తన స్వార్థాన్ని తన కుల పిచ్చుని బయట పెట్టుకున్నారని వీరాస్వామిన్ మండి పడ్డారు. చింతసచ్చిన పులుపు చావలేదన్న సామెతను తన తీరును జగన్మో హన్ రెడ్డి గుర్తుకు తీస్తున్నారని వీరాస్వామిన్ ఎద్దేవ చేశారు.

## ఆరోగ్యకరమైన పిల్లలు మాత్రమే ఆరోగ్యకరమైన దేశానికి నాంది



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మంగళవారం పోతేపల్లి గ్రామ ప్రాథమికో న్నత పాఠశాలలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లో భాగంగా తాళ్లపాలెం ప్రాథ మిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె. సుమప్రియ, వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించారు. టి. మురళి కృష్ణ ప్రధానోపాధ్యాయులు సమక్షంలో విద్యార్థులు, బోధనా సిబ్బంది, మధ్యాహ్న భోజన పథక వంట సిబ్బంది తో సమావేశమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సుమప్రియ మాట్లాడుతూ పిల్లలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి అలవాటు లను అలవర్చుకోవాల్సిందిగా తెలియజేశారు. పిల్లలలో పోషకాహారం, ఆరో గ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా పిల్లలు పాఠశాలల వద్ద గాని ఇళ్ళ వద్ద గాని బండ్లపై ఉన్న ఈగలు వాలిన చిరు ఆహార పదార్థాలను, ఐస్ క్రీమ్లను కొని తీనుట ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్య బోధకుడు బి.రాజేంద్ర కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏ.శ్రీనివాసరావు, ఎస్.దీప్తి, సలోమి, వేణు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైయిన్ పనులను పరిశీలించిన కమిషనర్ హేమమాలిని



**నందిగామ, జులై 23, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ పరిధిలో ప్రధాన డ్రెయిన్స్లలో పూడిక తీయటలో భాగంగా 8వ వార్డు లో నేషనల్ హైవే ప్రక్కగా వున్నా కుమార స్వామి దేవాలయం వెళ్ళే రహదారి ప్రక్కన కాలువలలో పూడిక తీత పనులను మునిసిపల్ కమీషనర్ కె హేమ మాలిని పరిశీలించారు. పూడిక తీయటంతో పాటు వెంటనే సిల్ట్ తొలగించేలాగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమములో వార్డు కౌన్సిలర్ స్వర్ణలత, మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, ఇంచార్జ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాధం పాల్గొన్నారు.

# హాస్టల్స్లో మౌళిక వసతులు కల్పించండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సాంఘీక సంక్షేమ, బిసి వెల్ఫేర్ వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. సోమవారం రాత్రి ఎస్.సి బాలుర వసతి గృహం 2 ను రాయపూడి విద్యార్థులను పలకరించి వసతి గృహాన్ని తనిఖీ చేసి, ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తపరచి మాట్లాడారు. విద్యార్థులతో సహబంక్తి భోజనం చేయడం జరిగిందని, వసతి గృహాల పట్ల ప్రభుత్వాలు నిర్లష్యం వహించడం వల్ల దాదాపుగా బిల్డింగ్లు స్లాబ్ పెచ్చులుగా ఊడిపోయి శిధిలావ్యవస్థకు చేరుతున్నాయన్నారు. విద్యార్థులు వినియోగిస్తున్న బాత్రూమ్లు, విద్యార్థుల భోజనం డ్రైనింగ్ హాల్ కూడా శిధిలావ్యవస్థకు చేరాయని,కనీసం ప్రభుత్వం వసతి గృహాల్లోని డ్రైనింగ్ హాల్, బాత్రూమ్లు కూడా అభివృద్ధి చేయకపోవడం బాధాకరం అన్నారు. విద్యార్థులు విశ్రాంతి తీసుకునే గదులు పెంచవలసిన అవసరం ఉందని, హాస్టల్స్లో ఉన్న ప్రధాన సమస్యలను నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, సమస్యను వెంటనే పరిష్కరిద్దాం అని చెప్పినట్లుగా తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థుల వసతి గృహాలను నిర్లష్యం చేసినా సౌకర్యాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం తప్పకుండా పరిష్కారం చేస్తుందన్నారు. వసతి గృహాలలోని విద్యార్థులకు కావలసిన కనీస మౌళిక సదుపాయాల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నియోజకవర్గంలోని అన్ని వసతి గృహాల్లో మౌళిక సౌదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. వసతి గృహ అధికారులు విద్యార్థుల పట్ల మంచి స్నేహ భావంతో ఉండటం సంతోషకరమైన విషయం అని, అధికారులు కూడా స్పందిస్తూ, వసతి గృహాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు ఎం.ఎల్.ఎ బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## పరిశ్రమలు నెలకొల్పుటకు ప్రతిపాదనలు వేగవంతం చేయాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పుటకు అవసరమైన భూముల అలినేషన్, ముటేషన్ చేయుటకు ప్రతిపాదనలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర రావుతో కలిసి రెవెన్యూ శాఖ, ఏపీఐఐసీ అధికారులతో సమావేశం నిర్వ హించి భూముల అలినేషన్, ముటేషన్, 22 ఏ తొలగింపులు తదితర అం శాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. చల్లపల్లి, వీరపనేనిగూడెం, మల్లవల్లి, గంగాధరపురం, గుడివాడ లలో పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలుగా అవసరమైన భూములను సేకరించుట కోసం అలినేషన్, ముటేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే 22 ఏ పరిధి నుండి భూములను తొలగించేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ ఆర్డిఓలు ఎం వాణి పి. పద్మావతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారామయ్య, డిజడ్ఎమ్ మధుసూదన్ తహసిల్దారులు పాల్గొన్నారు.

## శిక్షా సప్తాహ్లో భాగంగా ఎఫ్ఎల్ఎన్ ప్రతిజ్ఞ




**ఇబ్రహీంపట్నం, జూలై 23, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం, కాచవరం గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తాహ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం చేసారు. ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ నిపుణ్ భారత్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ ఇది విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలను, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల ప్రారంభ దశలో మెరుగు పరచడానికి ఉద్దేశించిదని, పిల్లలందరికీ చదవడం, రాయడం, గణితంలో బలమైన పునాది ఉండేలా చేయడం ఏఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులచే పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు భవాని ఎఫ్ ఎల్ ఎన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉర్దూ ఉపాధ్యాయులు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా, విద్యార్థులు, పాల్గొన్నారు.



## ఎంపీడీవో మృతదేహాన్ని వెలికితీత

### 8 రోజుల సెర్చ్ ఆపరేషన్ అనంతరం ఎంపీడీవో మృతి చెందినట్లుగా గుర్తింపు

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఎంపీడీ వోగా విధులు నిర్వర్తిస్తున్న మండవ వెంకటరమణ అదృశ్యమైన నేపథ్యంలో ఆయన కోసం కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలను తీవ్రతరం చేశారు. ఎనిమిది రోజుల గాలింపు ప్రయత్నాలు అనంతరం మంగళవారం విజయవాడ మధు రానగర్ వద్దగల ఏలూరు కాల్వలో మధురానగర్ రైల్వే బ్రిడ్జికి 300 మీటర్ల దూరంలో మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో అదృశ్యం కేసు లో ఆత్మహత్యకు దారి తీసిన కారణాలు, గాలింపు చర్యలు ఏ విధంగా కొనసాగాయి, ఏ ఏ బృందాలు ఏ విధంగా శ్రమించాయి మొదలైన అంశాలను జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెం కటేశ్వరరావుతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించి కేసు పూర్వాపరాలను వివరించారు.

## వాగ్దేవి మహిళా డిగ్రీ కళాశాలలో నూతన అడ్వాన్స్డ్ డిగ్రీ కోర్సులను ప్రారంభం




**జగ్గయ్యపేట జులై 23 మేజర్ న్యూస్ :** పట్టణంలో గల వాగ్దేవి మహిళా డిగ్రీ కళాశా లలో నూతన అడ్వాన్స్డ్ డిగ్రీ కోర్సులను ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్ వివరించారు. అన్ని రంగాల్లో చదివిక ప్రాముఖ్యత సంతరిం చుకున్న బిఎస్సి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కోర్సును, కార్పొరేట్ రంగాల్లో అత్యధిక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగిన బిఎస్సి ఫుడ్ టెక్నాలజీ బీఎస్సీ నర్సింగ్ బిఎస్సి మైక్రో బయాలజీ కోర్సులను నూతనంగా ప్రారంభించినట్టు వివరించారు. మహిళా విద్యార్థులకు ప్రత్యేకంగా విజయవాడ గుంటూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పని లేకుండా జగ్గయ్యపేట లోనే ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్స్మెంట్ తో 100% ఉద్యోగ అవకాశాలు గల నూతన డిగ్రీ కోర్సులను అందిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ బి సరిత వివరించారు.

# కాలుష్య రహిత నగరానికి మరో అడుగు వేసిన నగరపాలకసంస్థ





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్తంగా కాలుష్యాన్ని నియంత్రించే దిశగా మరో అడుగు ముందుకు వేశారు. విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి మంగళవారం అర్థ గ్లోబల్, ముంబై, ది ఎనర్జీ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్, న్యూఢిల్లీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్ కె.వి సత్యవతి మాట్లాడుతూ వాయు కాలుష్య నియంత్రణకు, ఈ బృందం మంగళవారం, బుధవారం విజయవాడ నగరంలో ఉన్న వాయు కాలుష్యానికి లోనయ్యే రెండు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలపై ఒక పైలెట్ స్టడీ నిర్వహిస్తారని, దీని ద్వారా కాలుష్యానికి ముఖ్య కారకాలు వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు సూచిస్తారని, అది పాటించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని తెలిపారు. అర్థ గ్లోబల్, టెర్రి నుండి వచ్చిన నిపుణుల జ్ఞానాన్ని ఉపయోగించి, వాయు కాలుష్యం వల్ల మనం ఎదుర్కొంటున్న సమస్యలను సుల ఓభంగా పరిష్కరించుకోవచ్చని ఈ పైలెట్ అధ్యయనం ద్వారా నగర పౌరులకు ఆరోగ్యకరమైన జీవనం కల్పించగలమని అన్నారు. ఈ అర్థా గ్లోబల్ ముంబై నుండి సమావేశంలో వివేక్ -ప్రిన్సిపాల్, సునంద- కన్సల్టెంట్, టీఈఆర్ఐ -ఎయిర్ క్వాలిటీ రీసెర్చ్ డివిజన్, న్యూ ఢిల్లీ నుండి డాక్టర్ అంజు గోయల్- అసోసియేట్ డైరెక్టర్, శివాణి శర్మ- అసోసియేట్ ఫెలో, జస్టిన్ జాకోబ్- రీసెర్చ్ అసోసియేట్, శశి తివారి- కన్సల్టెంట్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ జనరంజకంగా ఉంది



**పెడన,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024-2025 వార్షిక బడ్జెట్ జన రంజికంగా ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్ర పీట వేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలం దరూ కూడా హర్ష వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని తెలియచేసారు. అదేవిధంగా బంగారం వెండి పై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు వూరటఅని, క్యాన్సరు రోగులకు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. అదేవిదంగా విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని తెలుపుతూ మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15% కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి వూరటఅని అన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం కూటమి విజయమని హర్షం వ్యక్తం చేశారు. మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమని స్పష్టం చేశారు.

## కులాలు వేరైనా అందరూ ఐక్యంగా ఉండాలి



**కృత్తివెన్ను జూలై 23 మేజర్ న్యూస్ :** కులాలు వేరైనా అందరూ ఐక్యంగా ఉండాలని, మానవతా దృక్పథంతో సామరస్యంగా మెలగాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ప్రజలను కోరారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన అధికారులతో కలిసి కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం బీచ్ వద్ద కొన్ని కులాల మధ్య తలెత్తిన భూ సమస్యలను విచారించారు. భూ సమస్య ప్రాంతాన్ని పరిశీలించి ఆయా కుల సంఘ పెద్దలు, గ్రామస్తులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 50 ఏళ్ల కిందట గ్రామానికి తీర ప్రాంతంలో ఉన్న అన్ సర్వే ల్యాండ్ ను ఎస్సీ వర్గానికి చెందినవారు పంచుకున్నారని, అయితే ఆ భూమిని ఎస్సీ యేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని వచ్చిన ఫిర్యాదుపై ఇక్కడకు రావడం జరిగిందని, ఈ సమస్యపై ఇరు వర్గాలతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులతో చర్చించి అందరికీ న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కుల మతాలు అశాశ్వతమని, వర్గాలు వేరైనా మనుషులంతా ఒకటేనని, కులాలపరంగా దూషించుకోవటం, గొడవపడి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సామరస్యంగా మెలగాలని సూచించారు. ఈ పర్యటనలో బందరు ఆర్డీఓ ఎం వాణి, డి.ఎస్.పి అబ్దుల్ సుభాని, తహసిల్దార్ రామకోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీల్, కుల సంఘపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్ట్రాటెక్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు సాగుభూమిని అందించాలి





**జగ్గయ్యపేట జూలై 23 మేజర్ న్యూస్ :**మండలంలోని బూదవాడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, జిల్లా సహాయక కార్యదర్శి పానెం ఆనందరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోటా కృష్ణ, భాస్కరరావు, బాలు, మూడవ కృష్ణ బృందం గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా ఇటీవల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో చనిపోయిన నలుగురు కార్మిక కుటుంబాలు బాణావత్ స్వామి, ఆవుల వెంకటేష్, పరిటాల అర్జున్ రావు, బాణావత్ గోపి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ అల్ట్రాటెక్ ప్రమాదంలో గాయపడ్డ మరో ఇద్దరు కార్మికులు ఇంకా కోలుకోని స్థితిలో ఉన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని వారి కుటుంబాలకు కనీసం మూడు ఎకరాల వ్యవసాయ సాగు భూమి ఇవ్వాలని, అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని, చేసిన పనులకు 8 వారాలు డబ్బులు ఇవ్వాలని, కూలి లేక ప్రజలు అలమటిస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉపాధి కూలీల బకాయిలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బృందం కోరింది. అదేవిధంగా గ్రామంలో కౌలు రైతులు సుమారు 60 మంది ఉన్నారు. వీరు ఒక్కొక్కరు 2 నుండి 3 ఎకరాలు భూమిని సాగు చేస్తున్నారు. కానీ ప్రభుత్వ విధానాల వలన ఎవరికి కూడా కౌలు గుర్తింపు కార్డులు ప్రభుత్వం మంజూరు చేయలేదు. గ్రామంలో 500 కుటుంబాలు ఉన్న ఎస్సీల స్మశాన భూమికి కరెంట్ సౌకర్యం కల్పించాలని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, స్మశాన వాటికలో మట్టి తోలకాలతో మెరుగుపరచాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఫ్యాక్టరీ వ్యర్థాలను గ్రామంలో రాత్రి సమయంలో గొర్రెలు వాగులో వదలడం, ఆ నీరు పాలేరులో కలవడం వలన రోగాల బారిన పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాకాలం కావడం వలన రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేక వర్షపు నీరు రోడ్లపైనే నిల్వ ఉండటం వలన దోమల ప్రభులి డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## విద్యాభివృద్ధికి శిక్షా సప్తాహ్



**నూజివీడు, మేజర్ న్యూస్:** విద్యార్థులలో మరింత ప్రతిభ పాటవాలు పెంపొందింప చేసి, విద్యాభివృద్ధి సాధించే దిశగా శిక్షా సప్తాహ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్ ఆర్ జడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భాగవతుల హేమలత తెలిపారు. పాఠశాలలో హెచ్ఎం హేమలత మంగళవారం మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశంతో ఈనెల 22 నుండి 29వ తేదీ వరకు వివిధ అంశా లతో శిక్షా సప్తాహ్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాల పట్ల సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా వారి పిల్లల విద్యాభివృద్ధికి సంబంధించి పూర్తి వివరాలు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వారం రోజులపాటు పాఠశాలలో జరుపుకునే నిజమైన పండుగగా పేర్కొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో జాగ్రత్త చర్యలు ఎంతో అవసరం



**నూజివీడు, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టటం ఎంతో అవస రమని వ్యవసాయశాఖ ఉపసంచా లకులు జి విద్యాసాగర్ సూచించారు. నూజివీడులో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ సాగుకు వినియోగించే విత్తనాలను అధికృత లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించి జీఎస్టీ బిల్లు తప్పని సరిగా పొందాలన్నారు. సాగు చేసిన పంట విక్రయించే వరకు ఆ జీఎస్టీ బిల్లును రైతులు భద్రపరచాలన్నారు. లైసెన్స్ లేనిదే విత్తనాలను విక్రయించవద్దని దుకాణదారులను హెచ్చరించారు. జీఎస్టీ బిల్లులు ఇవ్వకుంటే అలాంటి డీలర్లపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి సమస్యలు ఎదురైతే రైతులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సలహాలు, సూచనలకు సమీపంలోని వ్యవసాయ అధికారులను, రైతు సేవా కేంద్రాల వద్ద రైతులు పొందవచ్చునని తెలిపారు.

## మంత్రి ఆనం ని కలిసిన సీనియర్ న్యాయవాదులు



**నందిగామ, జులై 23, మేజర్ న్యూస్:**దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డిని మంగళవారం నందిగామ చెందిన మంత్రి చిన్ననాటి స్నేహితుడు నందిగామకు చెందిన సీనియర్ అడ్వకేట్ తుర్లపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. తమ కాలేజ్ డేస్ ను మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ తుర్లపాటి ప్రసాద్ గుర్తు చేసుకున్నారు. మంత్రి చేతులు మీదుగా దేవాదాయశాఖ కమీషనర్ కు కనకదుర్గమ్మ నిత్య అన్నదాన ట్రస్ట్ కు 50,000 రూపాయలు, అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయానికి 50,000 రూపాయలు, ద్వారకా తిరుమల ఆలయానికి 50,000 రూపాయలు, పెనుగంచిప్రోలు ఆలయానికి 25,000 రూపాయలు, వేదాద్రి ఆలయానికి 25,000 రూపాయలు, తిరుమలగిరి ఆలయానికి 25,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రపాడు మాజీ ఎంపిపి సీనియర్ అడ్వకేట్ బొందలపాటి రామకృష్ణ, జుజ్జూరు వైస్ ప్రెసిడెంట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో వేలం పాటలు



**జగ్గయ్యపేట జులై 23 మేజర్ న్యూస్ :** మండలంలోని, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానములో కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు తులసి,పూలు అమ్ముకొను లైసెన్సు డ్రింక్స్, పటములు, బొమ్మలు అమ్ముకొనుటకు కొబ్బరి కాయలు,కిరాణా సామాగ్రి అమ్ముకొను లైసెన్సులు 1 సం.ము కాలపరిమితికి నడుపుకొనుటకు ది.26-07-2024 శుక్రవారం ఉదయం గం.10.00 ల నుండి దేవస్థాన కార్యాలయములో సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాటలు, ఇ-టెండర్లు నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు.